నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ములుగు
21 నుంచి 24 వరకు
మేడారం మహాజాతర
బుధవారం | ఫిబ్రవరి 21, 2024 | www.navatelangana.com





మన సంపదను కాపాడుకోవాలి : మంత్రి దనసరి సీతక్క

నవతెలంగాణ -తాడ్వాయి

మన ప్రాచీన సాంస్కృతిక సంపదను నిరంతరం కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృదిశాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. మంగళవారం మేడారంలో ట్రైబల్ మ్యూజియం ఆదివాసీ కళా క్షేత్రం వద్ద జాతీయ సాంస్కృతిక పరిశోధన ట్రెనింగ్ సంస్థ వారు నిర్వహించిన జాతీయ గిరిజన నృత్య ప్రదర్శన లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర జరుగుతుందని, సుమక్క సారలమ్మ జాతర సందర్భంగా కోట్ల మంది వచ్చి మేడారం దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. బుధవారం సారలమ్మ గద్దె పైకి వస్తుందని తెలిపారు. ఆసియా ఖండం లోనే అతి పెద్ద జాతరగా పేరు పొందిన మేడారం వస్తున్న సమ్మక్క - సారలమ్మ ను కొలిచిన వారికి కొంగు బంగారమే అంటూ కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర పండుగ గా జరుపుకునే ఈ జాతర ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. సందర్శకులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. జాతర జరిగే ప్రతి రోజూ సాయంత్రం ఈ నృత్య ప్రదర్శనల్లో గిరిజనులు వారి నృత్య ప్రదర్శనలతో అలరిస్తారని, గొండ్ గుస్సాడి, చచ్చోయి, కొమ్ము కోయా, రెలా, నాయక్ పొడు లక్ష్మీ దేవరా, ఆంధ్ర వాగే, దండర్ అదివాసి నృత్యాలతో అలరించన్నున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటురునాగరం ఐటిడిఏ పిఓ అంకిత్‌కుమార్, గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశర్ రెడ్డి, ఉప సంచాలకులు దిలీప్ కుమార్ , సంగ్రహాలయ అధికారి డాక్టర్ సత్యనారాయణ, ఉప సంచాలకులు ఇందిరా, శైలజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జాతర మహా మరి కొద్ది గంటల్లోనే , వనం నుండి జనం లోకి



ప్రపంచానికి చాటిచెప్పేలా...

- జాతర నిర్వహణ : మంత్రి సీతక్క

నవతెలంగాణ - ములుగు

ఆదివాసీ సంస్కృతీ, సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పేలా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్, దేవాదాయ కమిషనర్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీతక్క మాట్లాడారు. మేడారం జాతరకు తరలివచ్చే ప్రతి ఒక్కరికి బంగారాన్ని(బెల్లం) అందించేందుకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారని, హాత్సేహాత్ జోడయాత్రను మేడారం నుండి ప్రారంభించడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విధేయతకు నిదర్శమని అన్నారు. మేడారం జాతరలో శాశ్వత ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, వెయ్యి సంవత్సరాలు జాతర విశిష్టత నిలిచిపోయేలా మేడారంలో ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు సీతక్క వెల్లడించారు. మేడారం జాతరలో శాశ్వత అభివృద్ధి పనుల కోసం సేకరణ లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఇందుకోసం అధికారులు, పూజారులు, ఆదివాసీ సంఘాలు, చరిత్రకారులు, మేధావులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని, జంపనవాగు వెంట చెట్ల పెంపకం కోసం కృషి చేస్తామని వెల్లడించారు. ఈ అదనపు కలెక్టర్ శ్రీజ, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఈవో రాజేందర్ తదితరు పాల్గొన్నారు.



ఉత్పత్తుల వితరణ, విక్రయ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -ములుగు

మేడారం జాతరలో టచ్ స్టోన్ ఫౌండేషన్ వారి వసుధ ఫుడ్స్ ద్వారా చిరుధాన్యాలతో తయారుచేసిన ఉత్పత్తుల వితరణ, విక్రయ కేంద్రాన్ని మంత్రి సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఉత్పత్తులలో ఎలాంటి హానికరమైన రసాయనాలు లేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన టచ్ టోన్ ఫౌండేషన్ ఉత్పత్తులను ప్రజలు ఆదరించాలని మంత్రి కోరారు. ఈ ఉత్పత్తులను ప్రజలలోకి తీసుకొచ్చిన సత్య గౌర చంద్ర దాస ప్రభువు, విగ్నేశ్వర దాస ప్రభువుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి, నేషనల్ బిజినెస్ హెడ్ నాగరాజు, తెలంగాణ హెడ్ కెంచ నరేష్ డిస్ట్రిబ్యూటర్ సిద్ధార్థ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి రెస్క్యూ టీం వైద్య సేవలు

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం జాతరకు వనదేవతల దర్శనానికి వచ్చిన మహబూబాద్ జిల్లాకు చెందిన సందర్శకురాలు శ్రీజకు సమ్మక్క -సారలమ్మ గద్దెల వద్ద సదర్శకులు కొబ్బరి కాయలు కొడుతుండగా ప్రమాదవశాత్తు కొబ్బరి ముక్క తగిలి గాయమైంది. అక్కడే ఉన్న సింగరేణి రెస్క్యూ టీం వైద్య సిబ్బంది గమనించి శ్రీజను తిరుమలతిరుపతి కళ్యాణ మండపంలోని వైద్య కళాశాలకు తరలించి ప్రథమ చికిత్స చేయించారు.



మేడారంలో హెచ్ఐవీ పట్ల అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వైఆర్‌జీ కేర్, వరంగల్ మారి ప్రాజెక్ట్ వారు వాల్‌పోస్టర్స్, కరపత్రాలు పంచుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కే జ్యోతి, మారి ప్రాజెక్టు మేనేజర్ విజయ్, రాము, వీరన్న, లింగన్న, కిషన్, కవిత, సంజయ్, నరేష్ జాతర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నేడే... మేడారం జాతర... మహోఘట్టం









- మహా జాతరకు పర్యాటకశాఖ సకల ఏర్పాట్లు పూర్తి
- హైదరాబాద్ నుంచి మేడారం వరకు వీఐపీ దర్శనంతో హెలికాప్టర్ సర్వీసులు ఏర్పాటు
- వివిఐపి, వీఐపీలకు హరిత హెూటల్‌లో ఏర్పాట్లు
- ఆదివాసి ఛాయా చిత్ర ప్రదర్శన, పర్యాటక సమాచార కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ -ములుగు/తాడ్వాయి

ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే కుంభమేళా వంటి మేడారం మహా జాతర మహోఘట్టం నేటి (బుధవారం) నుంచి ఆవిష్కృతం కానుంది. ఇప్పటికే సందర్శకులతో మేడారం జనసంద్రంగా మారింది. ఎడ్లబండ్లు, ఇతర వాహనాల ద్వారా మేడారానికి భారీగా సందర్శకులు తరలొచ్చారు. ఫిబ్రవరి 21న సమ్మక్క-సారలమ్మ గద్దె వద్దకు సారలమ్మ, పగిదిద్దరాజు, గోవిందరాజు చేరుకుంటారు. ఫిబ్రవరి 22న గద్దె వద్దకు సమ్మక్క రాక, ఫిబ్రవరి 23న మొక్కుల సమర్పణ, ఫిబ్రవరి 24న వనదేవతల వనప్రవేశంతో జాతర ముగియనుంది. నాలుగు రోజుల ఈ మహోన్నత ఘట్టాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం సకల ఏర్పాట్లు పర్యాటకశాఖ తరపున పూర్తి చేశారు.హైదరాబాద్ నుంచి మేడారం వరకు వీఐపీ దర్శనం చేయించి, మళ్ళీ హైదరాబాద్‌లో దించే హెలికాప్టర్ సర్వీసులను ఏర్పాటు చేశారు. దేశంలో ఈ స్థాయిలో జరిగే ఇతర జాతరలో కూడా ఇలాంటి హెలిక్యాప్టర్ సర్వీసులు లేవని, మేడారం జాతరలో మాత్రం ఐదవసారి హెలికాప్టర్ సేవలను ఏర్పాటు చేశారని పలువురు హర్షిస్తున్నారు. మేడారం మహా జాతరకు వచ్చే వివిఐపీ, విఐపీల వసతి, భోజన ఏర్పాట్లను హరిత మేడారం వద్ద ఏర్పాటు చేశారు. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఉన్న హరిత రామప్ప, హరిత గట్టమ్మ, హరిత లక్నవరం హరిత తాడ్వాయి, హరిత భవత హెూటల్‌లో ఏర్పాట్లు చేశారు. హరిత హెూటల్ వద్ద ఆదివాసి మ్యూజియం ప్రాంగణంలో ఛాయాచిత్ర ప్రదర్శన, పర్యాటక సమాచార కేంద్రం ఏర్పాటు చేశారు. హరిత గ్రాండ్ హెూటల్ ప్రాంగణంలో ఆదివాసీల జీవన విధానం తెలిసే లా ట్రైబల్ హట్స్ ఏర్పాటు చేశారు. మేడారం హరిత హెూటల్ గ్రాండ్ సమావేశం మందిరంలో కేంద్ర ప్రభుత్వ టెక్స్ టైల్, హ్యాండ్లూమ్ మంత్రిత్వ శాఖ ద్వారా చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు.





నిరంతర ఉచిత వైద్య సేవలు : డీఎంహెచ్ఓ




మేడారం మహాజాతర సందర్భంగా సమ్మక్క సారలమ్మ గద్దెల సమీపంలలోని టీటీడీ కల్యాణ మండపంలో తాత్కాలికంగా 50పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నామని డీఎంహెచ్‌లో అల్లెం అప్పయ్య మంగళవారం తెలిపారు. ప్రత్యేకంగా ప్రసూతి సేవలకోసం 102 వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. జాతర పరిసర ప్రాంతాల్లో 16 బైక్ ఫస్ట్ రెస్పాండర్స్ అంబులెన్స్, 108 వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. జాతీయ రహదారుల వెంట 42 ఎస్ రూట్ సెంటర్ల ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 108 వాహనాల అత్యవసర సేవల కోసం 15 వాహనాల ద్వారా 90 మంది వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్టు వివరించారు. పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ సర్వీసెస్ సేవలు అందిస్తున్నామన్నారు. తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా అత్యవసర సేవల కోసం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. జాతర మొత్తం 1040మంది ఆరోగ్య సిబ్బంది నిరంతరం సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఐఎంఎ, ప్రైవేట్ నర్సింగ్ అసోసియేషన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. వరంగల్ ఎంజీఎం నుంచి తొమ్మిది రకాల ప్రత్యేక వైద్య నిపుణులు, 27 మంది రోజువారిగా బ్యాచ్ చొప్పున పని చేయడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. జాతర ప్రాంగణంలో ఆరోగ్య ప్రదర్శనశాల ఏర్పాటు చేశామన్నారు. అలాగే సందర్శకులకు అత్యవసర చికిత్స అందించేందుకు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేదం, హెూమియో శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తున్నారు. ఉచిత వైద్య శిబిరం ద్వారా ప్రస్తుతం 250 ఓపీలకు చికిత్స అందించారు. ఆరోగ్య సమస్యలతో వచ్చే వారికి పూర్తిస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.

లక్ష్మీపురంలో విశ్రాంతి భవనం ప్రారంభం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సమ్మక్క భర్త పగిడిద్దరాజును తీసుకువచ్చే పెనక వంశీయులు, సందర్శకుల విడిది కోసం నూతనంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి భవనాన్ని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా గంగారం మండలం పూనుగుండ్ల గ్రామం నుండి మేడారం జాతరకు సమ్మక్క భర్త పగిడిద్దరాజు ను తీసుకువస్తున్న క్రమంలో సాయంత్రం వేళ లక్ష్మీపురంలో విడిది చేసి మరుసటి రోజు ఉదయం మేడారం ప్రయాణం కొనసాగుతుందన్నారు. గతంలో పగిడిద్దరాజు సందర్శకులు, పెనక వంశీయులు విశ్రాంతి తీసుకునేందుకు గ్రామస్తుల గృహాలను వినియోగించుకునేవారని, ప్రస్తుతం వారి విడిది కొరకు ప్రభుత్వ నిధులతో నూతన భవనాన్ని నిర్మించామని అన్నారు. అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ భవనం పగిడిద్దరాజును తీసుకువచ్చే వారి విశ్రాంతి కొరకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, గ్రామ పెద్దలు పూజారులు పెనక ఇదయ్య, సమ్మయ్య, కృష్ణయ్య, సమ్మక్క సారయ్య, విజయలక్ష్మి, సత్యనారాయణ, లక్ష్మయ్య, రవి నరేష్, సంతోష్, పెనక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.









ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ : డ్రైవర్ మృతి

నవతెలంగాణ-రాయపర్తి

ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొని ఒకరు మతి చెందిన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గూడెల్లి శ్రీను (46) గ్రామం నుండి మేడారం వెళ్తున్న భక్తులను వర్ధన్నపేట ఆర్టీసీ బస్టాండ్ లో దిగిపెట్టి తిరుగు ప్రయాణమై స్వగ్రామానికి వెళ్తుండగా... సూర్యాపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారి మీదుగా తొర్రూర్ నుండి వరంగల్ వెళుతుండగా మండల కేంద్రం శివారులో ఆర్టీసీ బస్సు అతివేగంగా ముందు వెళ్తున్న గూడ్స్ ర్యాలీ ఆటోను ఓవర్టేక్ చేస్తుండగా వర్ధన్నపేట నుండి తొర్రూర్ వైపు వెళ్తున్న ఆటో బస్సు వెనుక టైర్ భాగాన ఢీకొట్టగా ఆటో రెండు భాగాలుగా విడిపోయింది ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మతి చెందాడు అని వివరించారు. స్థానిక ఎస్సై వడ్డె సందీప్ కుమార్ ను వివరాలు అడగగా మతుడు శ్రీను ఘటన స్థలంలోనే మతి చెందినట్లు.. మతునికి భార్య విజయ, కూతురు మౌనిక, కుమారుడు రాజు ఉన్నట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వివరించారు. బస్సు డ్రైవర్ బస్సును నిలుపకుండా వెళ్తుండగా పోలీసులు మార్గమధ్యలో బస్సును పట్టుకున్నట్లు సమాచారం.



జిల్లా కలెక్టర్‌ను కలిసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జీ సంధ్యారాణి మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్యను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

పెంపకందారులు రాజకీయంగా ఎదగాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న

నవతెలంగాణ-ఆత్మకూర్



గొర్రెలు మేకల పెంపకం దారులు రాజకీ యంగా ఆర్థికంగా సామాజికంగా అభివద్ధి చెందాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. మంగళవారం అగ్రంపహడ్ జాతర చైర్మన్‌గా శీలం రమేష్‌యాదవ్ ఎన్నికైన సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొకే అందించి శాలువాతో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ తరతరాలుగా గొర్రెల వృత్తిపై ఆధారపడి ఊరికి దూరంగా ఉంటూ కంటికి రెప్పలా గొర్రెలను కాపాడుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ఎదిగేలా ప్రభుత్వం తమ జాతి అభివద్ధికి కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్దు సాంబయ్య, కాడబోయిన రమేష్, మాజీ ఎంపీపీ గోపు మల్లికార్జున్, నన్నబోయిన మల్లేశం, వీ.రవీందర్, చంద్రమౌళి, కుమారస్వామి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని మండల ఇంటర్నల్ టీం 1, 2 అధికారులు బైరి సరళ, మానుపాటి పాపమ్మలు పలు ప్రభుత్వ హైస్కూల్, సిద్ధార్థ హై స్కూల్, సోషల్ వెల్ఫేర్ గురుకులం (దుగ్గొండి) చెన్నారావుపేటలో గల పలు పాఠశాలలో మంగళవారం సందర్శించి పదవతరగతి విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. ఈ పరిశీలనలో మండలవిద్యాశాఖాధికారి వి.రత్నమాల పదవ తరగతి విద్యార్థుల ఫార్మటివ్ మార్కుల రికార్డ్స్ ను, బుక్ రివ్యూ, ల్యాబ్ ఆక్టివిటీస్, క్రియేటివ్ ప్రోబ్లేమ్స్, కో-కర్రిక్యూలర్ ఆక్టివిటీస్ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధ్యాయులు కు తగు సూచనలు, సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు పోలేపల్లి రవి, వేముల కిషోర్, ఎర రవీందర్, జగన్మోహన్, అనుపమ, ఉమా దేవి, సురేష్‌కుమార్, హెచ్ఎం ఆండెం కరుణాకర్ రెడ్డి, రజిని, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జక్కుల జగదీష్, మేడి రమేష్, మాడుగుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ లింగన్న మృతి తీరనిలోటు

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ కూరపాటి లింగన్న మృతి కార్మిక వర్గానికి తీరనిలోటని ఐ ఎఫ్ టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ అన్నారు. సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన లింగన్న సంతాప సభను డాక్టర్ కొణతం కష్ణ అధ్యక్షతన మంగళవారం కాశిబుగ్గ జంక్షన్‌లో లింగన్న మిత్రబందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల దయాకర్ మాట్లాడుతూ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన కామ్రేడ్ లింగన్న కమ్యూనిస్టు రాజకీయాలను వంటపుచ్చుకొని ఎన్నో పోరాటాలు ముందుండి నడిపించారని గుర్తు చేశారు. దేశంలో రైతులు, పేద ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న క్రమంలో కామ్రేడ్ లింగన్న ఎన్నో పోరాటాలు నిర్వహించి అరెస్టులు జైలు జీవితం కూడా అనుభవించారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాట పటిమతో నిలబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో గంజి సాంబయ్య, అకేన వెంకటేశ్వర్లు, మాటేటి అశోక్, వెంకటస్వామి, సురేష్, రాజనర్సయ్య, సదానందం, శ్రీనివాస్, గణేష్, పెరుమల్ల లక్ష్మణ్, కోట రాజ్ కుమార్, కోట సుధీర్, చిమ్మని వేణు, తదితరులు పాల్గొన్నారు.

మహాజాతరకు భారీగా బయలుదేరిన భక్తులు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్



ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా పిలుచుకునే మేడారం సమ్మ క్కసారక్క జాతరకు భక్తులు భారీగా తరలి వెళ్తున్నారు. మేడారం సమ్మక్క సారక్క జాతర నేటి నుండి ఈనెల 25 వరకు నాలుగు రోజులపాటు జాతర జరుగుతుండడంతో నెక్కొండ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి ప్రజలు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, టాటా ఏసీలు, పలు రకాల వాహనాల సహాయంతో వెళ్లి వనదేవతలను పిల్లాపాపలతో కలిసి దర్శించుకుని వనదేవ తల అనుగ్రహం పొందాలని మొక్కులను చెల్లించుకోవడం జరుగుతుంది. మేడారం సమ్మక్క-సారక్క జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివెళుతుండ డంతో పల్లెలు బోసిపోతున్నాయి.

సంఘాల అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట



స్వయంకృషి పొదుపు సంఘాల అభివృద్ధికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని సంఘాల సమితీ అధ్యక్షుడు నూనె కుమారస్వామి, సమితి క్షేత్రాధికారి రేమిడి రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అమీనాబాద్‌లో బాపూజీ పురుషుల పొదుపు సంఘం 31వ వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మురహరి రవి, ఉపాధ్యక్షులుగా ఆముడగాని సురేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బండిదిలీప్, పల్లకొండ తిరుపతి, జరుపుల హచ్యా, ఊరుకొండ రమేష్, మురహరి రఘు, మారాటి కర్ణాకర్, కద్దూరి రఘు, నాంపల్లి అబ్బయ్య, మామిళ్ల రాజు, సంఘ ఘనకులు జన్ను స్వామి పాల్గొన్నారు.

అగ్రంపహాడ్ జాతర విధుల్లో అలసత్వం వద్దు : కలెక్టర్





నవతెలంగాణ-ఆత్మకూర్

అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతరలో విధులు నిర్వహించే వివిధ శాఖల అధికారులు అలసత్వం వీడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో పాటు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతరలో విధులు నిర్వహించే వివిధ శాఖల అధికారుల పనితీరును ఆమె పరిశీలించారు. పనులు ఎంతవరకు పూర్తి చేశారని విధులను ఎంతమంది ఏ చోట నిర్వహిస్తున్నారో సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మ తల్లిని దర్శించుకునే వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతఏర్పాట్లు, చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. మంచినీటి సమస్య, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అన్నిశాఖలు అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతానికి కృషి చేయాలని కోరారు.

వీలైతే వచ్చే మూడు రోజులు ప్రతిరోజు జాతరను సందర్శిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమా ర్, ఆర్డీవో శ్రీనివాస్, తహశీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, జాతర చైర్మన్ శీలం రమేష్ యాదవ్, ఈవో శేషగిరి, ఆర్డబ్ల్యూఎస్ డీజీ చంద్రనాయక్, పిఆర్ డిఈ వేణుగోపాల్, సిఐలు సంతోష్ రవిరాజు, జాతర డైరెక్టర్లు సభ్యులు ఆయా శాఖల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం ప్రజలకు శిరోధార్యం

- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-హన్మకొండ

భారత రాజ్యాంగం దేశ ప్రజలకు శిరోధార్యమని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుక్కయ్య అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ న్యాయ కళాశాలలో సామ్రాజ్యవాద ఫాసిస్టు సందర్భంలో రాజ్యాంగవాదం అనే అంశంపై ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి స్టాలిన్ అధ్యక్షతన సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుక్కయ్య, సిపిఎం నాయకులు చక్రపాణి, ఉప్పలయ్య, వెంకట్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వీరు మాట్లాడుతూ ఇంతటి గడ్డు పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని రక్షించుకోవడం తక్షణ కర్తవ్యం అని దానికనుగుణంగా న్యాయ విద్యార్థులు ప్రజా స్వామిక వాదులు సిద్ధంగా ఉండాలన్నారు. నియంతత్వ బిజెపి ప్రభుత్వ హయాంలో రాజ్యాంగం తన లక్ష్యాలను తన ఉనికిని కోల్పోతూ వస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలు ఆర్ఎస్ఎస్ కబంధహస్తాల్లో పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో ముఖ్య అంశాలైన భారత రాజ్యాంగ, గణతంత్ర సర్వసత్తాక అంశాలను ప్రాథమిక హక్కులను కేంద్ర ప్రభుత్వం నిత్యం జోక్యం చేసుకుంటూ హరిస్తోందని అన్నారు. న్యాయ శాస్త్రం అభ్యసించే విద్యార్థులు రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి రక్షించాలని కోరారు. అలాగే డెమొక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శోభారమేష్ మాట్లాడుతూ ఈ నిరంకుశ రాజ్యం రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాలను విష భావాజాలంతో ఫాసిస్టు సామ్రాజ్యవాద అడుగుల్లో గత పది ఏళ్ల గడిచిపోయాయని ఇక రానున్నది అప్రకటిత నిర్బంధమేనని, సామాజిక బాధ్యతకలిగిన న్యాయ విద్యార్థులు చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సవరణపై అవగాహన చేసుకోవాలని అలాగే విద్యార్థులు తమ హక్కుల పరిరక్షణకై విద్యార్థి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ నూతన న్యాయ కళాశాల కమిటీని ప్రకటించారు. అధ్యక్ష కార్యదర్శులుగా మైసమ్మ, అభిరామ్, పంపగోని అరుణ్ కుమార్ అలాగే కమిటీ సభ్యులుగా సూరం అనూష, రాకేష్, స్టాలిన్, సాయి తేజ, తేజస్వినిలను ఎన్నుకున్నారు అనంతరం కమిటీ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని, న్యాయ కళాశాల విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పించాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ని , ఎన్సిఎఫ్ ఎస్సి 2023 రద్దు చేయాలని , కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 10శాతం రాష్ట్రప్రభుత్వం తన బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని అలాగే ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాలని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, న్యాయ కళాశాల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల , కాకతీయ మెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

డిజిటలైజేషన్‌తో మరింత మానవ అభివృద్ధి

- ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.రణధీర్‌రెడ్డి

నవతెలంగాణ-నయీంనగర్



డిజిటలైజేషన్‌తోనే మానవ అభివృద్ధి సాధ్యమని కేయూ ఎడ్యుకేషన్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్‌రణధీర్‌రెడ్డి అన్నారు. యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ ఎడ్యుకేషన్ విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ కామర్స్ విభాగంలో ది ఇంపాక్ట్ ఆఫ్ డిజిటలైజేషన్ ఆన్ సషియో-ఎకనామిక్ కండిసన్స్ ఇన్ తెలంగాణ, ఎ క్రిటికల్ సర్వే ఆఫ్ సెలెక్టెడ్ ఏరియా అనే అంశంపై ఒక రోజు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ ఎడ్యుకేషన్ విభాగం ఆచార్యులు డాక్టర్ రావుల కృష్ణయ్య, విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రణధీర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించిన దేశం భారతదేశమని అన్నారు. డిజిటల్‌గా కూడా శరవేగంగా భారతదేశం ముందుకు వెళ్ళుతుందన్నారు. ప్రస్తుత యువత డిజిటల్ అక్షరాస్యతలో చాల ముందున్నారని అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విప్లవం ఒక సమస్య కాకూడదని అది సమాజ వినశాకరిగా ఉండకూడదన్నారు. సమాజంలో లోటు పాట్లు అధిగమించాలన్నారు. డిజిటల్ టెక్నాలజీ వినియోగం మన ప్రజ్ఞతో ఆధారపడి ఉంటుందన్నారు.

ప్రతి ఒక్కరు మార్పును కోరుకోవాలన్నారు. ఆదివాసీలు, గిరిజన ప్రాంతాలు, మారుమూల పల్లెల్లో డిజిటల్ అక్షరాస్యత పెరిగినప్పుడే మూఢనమ్మకాలు, అసమతుల్యత తగ్గుదల సాధ్యమన్నారు. క్షేత్రస్థాయిలో పరిశోధనలు జరగాలని, ఫీల్డ్‌వర్క్ పెరగాలన్నారు. డిజిటలైజేషన్‌తో మానవ అభివద్ధి జరగాలని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ సూచించారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య జేవీ.మధుసూదన్, రిజిస్ట్రార్ ఆచా ర్య పి.మల్లారెడ్డి, ఎడ్యుకేషన్ విభాగ డీన్ ఆచార్య రామనాథ కిషన్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య డి.రాజేంద్రప్రసాద్, రెండు యూనివర్సిటీల పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారిహత్య కేసును ఛేదించిన పోలీసులు : నిందితుడి రిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని దౌలత్‌నగర్ గ్రామ సమీపంలోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఈనెల 18న ఓ చిన్నారి బాలిక స్థానిక ఎస్సారెస్పీ కాలువలో అనుమానాస్పదంగా మృతి చెందింది. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి మిస్టరీని చేదించి బాలిక మరణాన్ని హత్యగా గుర్తించి చివరకు ఛేదించారు. వివరాలలోకి వెళితే పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు గ్రామానికి సదరు బాల నేరస్తుడు చిన్నప్పటి నుంచి తన అన్న అయిన సమాని రవి, వదిన స్వప్నల వద్ద సర్కస్ ఆడడానికి వెళ్ళేవాడు. వారు తమ జీవన భృతి కోసం గత సంవత్సర కాలంగా అతని అన్న చిన్న, వదిన శాంతి వారి పిల్లలతో సర్కస్ ఆడడానికి ఊరురా తిరుగుతూ సర్కస్ చేస్తుంటారు. వీరితోపాటు సమాని రవి, అతని భార్య స్వప్న, పిల్లలు సంతోష (7), పాప సంధ్య (5) వారితో కలిసి సర్కస్ చేస్తుంటారు. ఈ క్రమంలో బాల నేరస్తుడు చాలా కాలంగా తమ ఇంటికి పోకుండా వారితోనే వుంటున్నాడు. కొద్దిరోజుల నుండి ఇంటికి పోతానని తన అన్నను పలుమార్లు కోరినప్పటికి నిరాకరించాడు.దీంతో ఎట్లాగైనా ఇంటికి వెళ్ళాలనే ఆలోచనతో సదరు బాల నేరస్తుడు పథకం పన్నాడు. ఈ నెల 18న ఉదయం రెండు కుటుంబాలు పర్వతగిరి మండలం ఇస్లావత్ తండాకు సర్కస్ ఆడడానికి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన బాలనేరస్తుడు వారు ఊరికి వెళ్తున్న దారిలో ఒక కెనాల్ కాలువ చూసాడు. ఆ కెనాల్‌లో నీటి ప్రవాహాన్ని గమనించి ఆ చిన్నారి సంధ్యని ఎలాగైనా ఆ కెనాల్‌లో పడేసి ప్రమాదావశాత్తు చనిపోయినట్లు చిత్రీకరించాలనుకున్నాడు. దీంతో ఆ చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆ చిన్నారిని అంత్యక్రియల కోసం తమ స్వగ్రామానికి తీసెకెళ్లడంతో తాను కూడా సర్కస్ చేయకుండా ఇంటికి వెళ్లి తమ వారితో గడపడచ్చనుకున్నాడు. అనుకున్నదే తడువుగా ఇస్లావత్ తాండలో వారు బస చేసిన ప్రదేశానికి కొత దూరంలో పాప ఆడుకుంటున్నది గమనించిన బాల నేరస్తుడు ఆమెను తన బైకుపై ఎక్కించుకొని చిన్నారి సంధ్యను కెనాల్‌లో తోసి హత్య చేసి తిరిగి ఇంటికి చేరుకున్నాడు. పాప కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఆమె ఆచూకి కోసం వెతకసాగారు. బాలనేరస్తుడు కూడా ఎవరికి అనుమానం రాకుండా పాప తల్లిదండ్రులతో కలిసి వెతుకుతున్నట్లు నటించాడు. పాప కనిపించడంలేదని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో చిన్నారి సంధ్య మృతదేహం కెనాల్‌లో లభించడంతో అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తును వేగవంతం చేసి నిందితుడు బాల నేరస్తుడుగా గుర్తించి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. చిన్నారి హత్య కేసును చేదించడంలో ప్రతిభకనబర్చిన సీఐ రాజగోపాల్, ఎస్సై వీరభద్రరావు, పోలీసు సిబ్బందిని ఈస్ట్ జోన్ డీసీపీ పి.రవీందర్ అభినందించారు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు.

కలెక్టరేట్‌లో పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో నోడల్ కమిటీని ఏర్పాటు చేయగా మంగళవారం సాయంత్రం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జిల్లాలో ఎన్నికలలో పాల్గొనే సిబ్బంది వివరాల ఆన్లైన్లో నమోదు, ఎన్నికల సిబ్బందికి ట్రైనింగ్, ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలు, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం సెంటర్‌ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల పరిశీలకులు, ఎన్నికలకు సంబంధించిన తదితర అంశా లపై ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లాలో పదహారు మంది నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో వైవి.గణేష్, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ.బారీ, జడ్పీ సీఈఓ విద్యా లత, డిప్యూటీ సీఈవో రవి, డీటీసీ శ్రీనివాస్, ఆర్అండ్ బి డీఈఈ సురేష్ బాబు, సిపివో సత్యనారాయణ రెడ్డి, అగ్రికల్చర్ జెడి రవీందర్ సింగ్, మైనింగ్ ఎడీ నర్సిరెడ్డి, స్వీప్ నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి



నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని స్థానిక గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించాలని మంగళవారం పట్టణం లోని క్యాంపు కార్యాల యం లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిని కలిసి నిరు ద్యోగుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక గ్రంథాలయం శిథిలావస్థకు చేరిందని చదువుకుంటున్న సమయంలో ఎప్పుడు ఏమి జరుగుతుందని భయంతో బిక్కుబిక్కు మంటు గడుపుతున్నామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రంథాల యం పునరుద్ధరించబడలేదని కనీసంమీరైనా గ్రంథాలయాన్ని పునరుద్ధరించి మౌలిక వసతులు కల్పిస్తే నిరుద్యోగులు పోటీపరీక్షలకు సిద్ధపడడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ నోటిఫికేషన్లు వెలువడిన తరుణంలో ఉద్యోగ సమాచారాన్ని సేకరించేందుకు కంప్యూటర్లను ఏర్పాటు చేయాలన్నారు. సివిల్స్, గ్రూపు 1, గ్రూప్ 2 , గ్రూప్ 4 తో పాటు ఇతర ఉద్యోగాలు సాధించడానికి సంబంధిత సమాచారాన్ని పుస్తక రూపంలో పొందుపరిచేలా ప్రత్యేక చొరవ చూపాలని వేడుకొన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి స్పందిస్తూ గ్రంథాలయ మౌలిక వసతులు కల్పించడంతోపాటు త్వరలోనే ఉద్యోగాల నోటిఫికేషన్లు వస్తున్న తరుణంలో మంచి నాణ్యత ప్రమాణాలు గల పుస్తకాలను, స్టడీ మెటీరియల్ లను అందుబాటులోకి తీసుకొస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు రాజేందర్, కృష్ణ, శివ, సంతోష్ తోపాటు కాంగ్రెస్ నాయకులు కటుకూరి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-చెన్నారావుపేట

అన్నిటికంటే ఉత్తమమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి భావితరాలకు బాసటగా నిలవాలని హెచ్ఎం టి.జయ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతో ష్ కుమార్, బాలాజీరావు,ఉదయ్‌కుమార్, సిహెచ్. మాధవి, మాధవి, సుందర్, టి.మురళి, పిఈటి రవీందర్, ఇందిర పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం ఫిబ్రవరి 21, 2024 www.navatelangana.com

క్రైస్తవులపై దాడులు అనుమాషం

- ట్రైసిటీ క్రిస్టియన్స్ ఫెలోషిప్



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు అమానుషమని ఇలాంటి దాడులను ఇలాంటివి ప్రతి ఒక్కరు ఖండించాలని ట్రైసిటీ క్రిస్టియన్స్ ఫెలోషిప్ వరంగల్ వారు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ట్రైసిటీ క్రిస్టియన్స్ ఫెలోషిప్ నిర్వాహకులు వరంగల్ ప్రెస్ క్లబ్లో విలేకరులతో మాట్లాడారు. ఫిబ్రవరి 14న రాష్ట్రంలోని చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని జానువాడ అనే గ్రామంలో క్రైస్తవులను భయంకరంగా కొట్టి అక్కడ చర్చిని ధ్వంసం చేసి మానవతా విలువలు కోల్పోయి ప్రవర్తిం చారని బాధ్యులను కఠినంగా శిక్షించి క్రైస్తవులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులంటే మంచిని బోధించి ప్రజలను సన్మార్గంలో నడిపిస్తూ దేశ సేవలో ముందుండే వారన్నారు. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి చర్య తీసుకోవాలని అసెంబ్లీలో ఇలాంటి జరగకుండా తీర్మానం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ దామర ఐజాక్, సెక్రటరీ దయాకర్, ట్రెజరర్ దానం, పీఆర్వో దేవేందర్, యూత్ప్రె సిడెంట్ కిరణ్ కుమార్ ,స్వర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

రెడ్క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సేవలు అభినందన లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారక్క జాతరలో రెడ్క్రాస్ సొసైటీ హనుమకొండ ద్వారా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడుకోవడమే కాకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెడ్క్రాస్‌కు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. రక్త దానమే కాకుండా ఎన్నోరకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ అభ్యున్నతికి ప్రభుత్వపరంగా అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోనే ఉత్తమ రెడ్క్రాస్‌గా హనుమకొండ ను నిలిపిన పాలక వర్గాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయ చందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ.శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, డాక్టర్ ఎం.శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ సంధ్యారాణి, బిళ్ళ రమణారెడ్డి, హరిప్రసాద్, డిఎం హెచ్ ఓ, డా. మదన్ మోహన్, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సంతోష్, ఈఓ శేషగిరి, జాతర చైర్మన్ శీలం రమేష్ ,రవిరాజు, ఎస్సై ప్రసాద్, డాక్టర్ రాజిరెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన, మదన్ మోహన్‌రావు, ఫార్మసిస్ట్ గంగాధర్, అధికారులు, భక్తులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం గావు చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మామిడి విజయ్, ఉప్పు రాజు, కానుగుల నాగరాజు, కొత్తపల్లి శ్రీకాంత్, నాయకులు చంద్రమౌళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ఫ్లెక్సీల ఏర్పాటు




నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో జరిగే అతిపెద్ద గిరిజన మేడారం జాతరలో ప్రమాదాల నివారణ కోసం ఎస్సై దేవేందర్ ప్రధాన కుడళ్ళు, మూలమలుపుల వద్ద ఫ్లెక్సీలను, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ప్రజలు ప్రైవేటు వాహనాలలో వెళ్తుండడంతో జాతరకు క్షేమంగా వెళ్లి తిరిగి గమ్యస్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలియజేస్తూ ఫ్లెక్సీలను, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహన చోదకుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, మూలమలుపుల వద్ద నియంత్రిత వేగంతో వెళ్లాలని సూచించారు. అతివేగాలను గుర్తించేందుకు మాందారిపేట స్టేజి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్లకుండా నిదానంగా వెళ్లి అమ్మవార్లను దర్శించుకుని తిరిగి క్షేమంగా గమ్యస్థానాన్ని చేరుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా చూసుకోవాలని ఎస్సై దేవేందర్ తెలిపారు.

ఒలపింయాడ్‌లో డిస్నీల్యాండ్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-దామెర



రాష్ట్రస్థాయిలో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించి న ఐఐటీ, మెడికల్ ఒలంపియాడ్ పరీక్షలో మండ లంలోని ఓగ్లాపూర్‌లోని డిస్నీ ల్యాండ్ ఈ టెక్నో పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభతో రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు, ప్రత్యేక బహుమతులు సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి డైరెక్టర్లు డి. రాకేష్‌భాను, డి.దినేష్ చందర్ సంతో షాన్ని వ్యక్తం చేశారు. మ్యాథమెటిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 6వ ర్యాం కు మండల కార్తీక్ ఏడవ తరగతి, జిల్లాస్థాయి 2వ ర్యాంకు తోట శివకేశవ్, ప్రత్యేక బహుమతులు గెలిచిన జనగాని స్వాత్విక్, లావుడియా శ్రీరామ్ నా యక్, తుత్తూరు హర్షిణి, వరుణ్ తేజ, నాగచైతన్యలను పాఠశాల ముఖ్య సలహాదారులు డి.మల్లయ్య, డి.సద య్య, బి.లక్ష్మీనివాసంలు అభినందించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా బాసాని శివసాయి, ఎంఈఓ గా మేఘనాథ్, హెచ్‌ఎంగా బూర వరుణ్, ప్రధానోపాధ్యాయురాలుగా సానియా తో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవంను జరుపుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రణీత్, అరుణ్‌లను పాఠశాల కరస్పాండెంట్ మామిడి పద్మ, డైరెక్టర్ మామిడి అనురాధ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాజీపేట అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు అందిస్తా
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి





నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని డివిజన్లలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ప్రభుత్వం అమలు చేయనున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలందరికీ అందించ డం జరుగుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ 47, 62, 63 డివిజన్లోని బోడగుట్ట, సోమిడి ఎస్సీ కాలనీ, బాపూజీ నగర్ కూరగాయల మార్కెట్ పలు ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కాజీపేట పరిధిలోని పలు డివిజన్లను సందర్శించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. కాజీపేట అభివృద్ధి కొరకు నిరంతరం క్షి చేస్తారని తెలిపారు. బొడగుట్టముస్లిం కాలనీలో మంచినీటి కొరత ఉందని, వర్షాకాలంలో మట్టి రోడ్డు బురదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు తమకు విన్నవించుకోక వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి శాశ్వత పరిష్కారం కొరకు పైప్ లైన్ మరమ్మతులు చేయించి సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదికన సిద్ధం చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు, 63వ డివిజన్లో జామా మసీదు వద్ద వర్షాకాలంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుందని సమస్యను పరిష్కరించడం కొరకు డ్రైనేజీ నిర్మించి నూతన సిసి రోడ్డు వేయించాలని, జూబ్లీ మార్కెట్ మటన్ కబేలా లను పునర్ర్మించాలని స్థానిక నాయకులు కోరారు. 62వ డివిజన్లో పెండింగ్ లో ఉన్నఅభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రతి డివిజన్‌ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దడానికి ధనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రాజాలి, పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్య, మహమ్మద్ అంకుష్, సుంచు అశోక్, వీరస్వామి, సిరిల్ లారెన్స్, సుధాకర్, నీలక్క, రవి కిరణ్, రమేష్, కుమార్, అశోక్, శివరాం, కిరణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయినికి వినతిపత్రం

కాజీపేటలోని పలు డివిజన్లలో మంగళవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సందర్శించి ప్రజలను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 47, 61, 62, 63 డివిజన్లకు చెందిన హిందూ స్మశాన వాటిక అభివృద్ధి జరగడంలేదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే ప్రహరీగోడ ఏర్పాటు చేయడం జరిగిందని, కనీస సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అద్దె ఇళ్లలో ఉన్నవారు ఎవరైనా చనిపోతే ఇంటి యజమానులు మృతదేహాన్ని ఇంటి వద్ద ఉండనివ్వకుండా ఇబ్బందులు పెడుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, అందుకొరకు హిందూ స్మశాన వాటికలో ప్రత్యేక గదులు నిర్మించి, సెంట్రల్ లైట్, సిసి రోడ్లు, డ్రైనేజీ, బాత్రూంలు నిర్మించడం కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు ఆరూరి సాంబయ్య, కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రె సంజీవ, కుమారస్వామి, బొడ్డు సదానందం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకుంటేనే ఒత్తిడిని అధిగమించవచ్చు

- మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహసిత్



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు సరియైన లక్ష్యాన్ని నిర్దేశించుకుంటేనే మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహసిత్ అన్నారు. మండలంలోని జయగిరిరోడ్ రైల్వేలైన్ గేటు శివారు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శారద అధ్యక్షతన విద్యార్థులకు మానసిక ఒత్తిడిని అధిగమించడం ఎలా అనే అంశంపై మెంటల్ హెల్త్ అవేర్‌నెస్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహసిత్ ప్రస్తుత పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని ఎలాఅధిగమించాలో విద్యార్థులకు వివరించారు. టెలీమానస్-14416 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు తగిన సలహాలు సూచనలు అందజేస్తామని ఆయన వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శారద మాట్లాడుతూ టీనేజ్‌లో వచ్చే మానసిక పరమైన సమస్యలను అధిగమించాలన్నారు. శక్తికి మించిన ఆలోచనల వల్లే మానసిక సమస్యలు అధికమవుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేసి లక్ష్యసాధనకు కృషిచేయాలన్నారు. ఈ కారక్రమంలో మెడికల్ హెల్త్ సిబ్బంది లచ్చయ్య, కందుకూరి సంతోష్, ఇంద్రారెడ్డి, మోసిన్ అహ్మద్, నరేష్,రజనీ,శ్రీలత, లెక్చరర్లు మార్గరేట్, విద్యార్థులు, హెల్త్‌వర్కర్లు పాల్గొన్నారు.

మంత్రి ప్రభాకర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కమలాపూర్

కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాపూర్, కన్నూరు, మర్రిపల్లిగూడెం, మాదన్నపేట, గ్రామాలలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర కు కరెంటు సదుపాయం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరగా వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్తు అందజేయమని అధికారులకు ఆదేశించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు సరఫరా చేసినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్వగృహంలో కలిసి కతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, బిక్షపతి, కన్నూరు సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ నల్లని సురేష్, జనగాని శివకష్ణ, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా తోట పవన్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న తోట పవన్తన నియామకానికి సహకరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రేపల్లె శ్రీ రంగనాథ్, అలువాల కార్తీక్, పల్లె రాహుల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.

చైర్మన్ సిరిసిల్ల రాజయ్యకు ఘన స్వాగతం




నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ గా నియమితులై మొట్టమొదటిసారిగా హనుమకొండ జిల్లాకు మంగళవారం విచ్చేసిన సిరిసిల్ల రాజయ్యకు కాజీపేట చౌరస్తానందు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి, వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమన్, తోట వెంకన్న, వీరగంటి రవీందర్, చీకటి ఆనంద్, కిషన్, రాంబాబు, మహమ్మద్ అంకుష్, అశోక్, సిరిల్ లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా వరంగల్ జిల్లా వచ్చిన సిరిసిల్ల రాజయ్యకు మంగళవారం హనుమకొండలోని రెడ్డి కాలనీలో శారదా ఫంక్షన్ హాల్ శాలువాతో సత్కరించి గజమలతో సన్మానించారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవితో రాజయ్యకు సముచితస్థానం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమతరావు, బంక సరళ, అజీజ్, విక్రమ్, భాస్కర్, ప్రకాష్, సాంబయ్య, కిరణ్, మహేష్, సతీష్, మేరీ, సుధాకర్, సుకన్య, రవి తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యకు పైడిపల్లి మాజీ సర్పంచ్ జన్ను అభిషేకం శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మంగళవారం వరంగల్ నగరానికి వచ్చిన సిరిసిల్ల రాజయ్యను మడికొండలో మాజీ సర్పంచ్ జన్ను అభిషేకంతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు కలిసి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పర్వతగిరి : వరంగల్ మాజీ ఎం పి సిరిసిల్ల రాజయ్య తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ మంగళవారం హన్మకొండలో రాజయ్య నివాస గహం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-పరకాల



అక్రమంగా గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అలియాబాద్ గ్రామంలో కంచన వెంకటరామయ్య అక్రమంగా గుడుంబాను తయారు చేస్తూ గ్రామంలోకి తరలిస్తున్న క్రమంలో అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. కాగా వెంకటరామయ్య నుండి 15 లీటర్ల గుడుంబాను, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి ,సిబ్బంది రవీందర్ ,లక్ష్మణ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదబాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని రాయపర్తి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇటీవల కంది పద్మ ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమైనది. వారి పిల్లల సర్టిఫికెట్స్, విలువైన డాక్యుమెంట్స్ దగ్ధమైనవి. 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే సంబంధిత అధికారులకు వారి ఆస్తి నష్టం వివరాలు తెలుసుకొని వారికి ఆర్థిక సహాయం అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, రాయపర్తి గ్రామ ఎంపీటీసీ పర్ణం శ్రీలత మల్లారెడ్డి, మారం దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన వైద్య సేవలందించాలి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారు జోగంపల్లి మినీ సమ్మ క్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించా లని తహశీల్దార్ సుభాషిని వైద్య సిబ్బందికి సూచించారు. జాతర ప్రాం గణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య పరీక్షలు చేయిం చుకుని మాట్లాడుతూ జాతర సమయంలో భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. జాతర ప్రాంగణ పరిసరాలను సందర్శించి పరిశీలించిన అనంతరం అమ్మవా ర్ల దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ అట్ప్ ప్రకాష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో మొలుగూరి చేరికపట్ల హర్షం

నవతెలంగాణ-నడికూడ

పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి కాంగ్రెస్ పార్టీలోకి రావడం హర్షనీయమని పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ బొమ్మ చంద్రమౌళి, పార్టీ నాయకులు నారగాని కుమారస్వామి అన్నారు. వీరితో పాటు పార్టీ నాయకులు వాంకె రాజయ్య, ఎండిగ రాజేశ్వరరావు, అట్టెం బాబు, పలువురు గ్రామ నాయకులు మంగళవారం పరకాల లోని మొలుగురి ఇంటి వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నవీన్, తాళ్ల నవీన్, తాళ్లపల్లి యుగంధర్, పల్లె రామస్వామి, నారగాని ఐలయ్య తదితరులు ఉన్నారు.

పరిశోధనలో ఆసక్తి పెంపొందించుకోవాలి : డీఈవో

నవతెలంగాణ-జనగామ

విజ్ఞాన ప్రగతితోనే జగత్తు వర్ధిల్లునని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలో జిల్లాలోని ఆయా మండలాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలచిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో రాము మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను సైన్స్ ప్రావీణ్యతను పెంపొందించే విధంగా పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలనే సదుద్దేశ్యంతో విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞానం పట్ల ప్రతిభను వెలికి తీసేందుకు ఈసైన్స్ సంబరాలు ఉపయోగపడతాయన్నారు.శాస్త్రీయ ఫలాలు ప్రతి సామాన్యుడికి అందాలని, సమాజంలో సమస్యలకు పరిష్కారాలు అవిష్కరించలని తెలిపారు.విశిష్టఅతిథిగా పాల్గొన్న కన్సన్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ ప్రతియేటా సైన్స్ టాలెంట్ టెస్టను నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందని, సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఏఎంఓ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వికసిత్ భారత్ కొరకు కృషి చేస్తూ భారత సమాజం అభివృద్ధి చెందేందుకు విజ్ఞాన శాస్త్ర వినియోగాన్ని పెంచుకోవాలని అభిలాషించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో తెలంగాణ మోడల్ స్కూల్ నర్మెట్టకు చెందిన ఆరె.సాయివంశీ, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడునుతులకు చెందిన విద్యార్థి షేక్ అబ్బాస్, తృతీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరుకు చెందిన కాసోజు నితిన్ చారీ నిలిచారు. గెలుపొందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీ రఘునందన్ రెడ్డి, ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి బండోజు శ్రీనివాసచారి, తెలంగాణ బయోసైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు తాటికొండ పంచాక్షరి, ప్రధాన కార్యదర్శి సానికే సత్తయ్య, సభ్యులు బానోత్ రవీందర్, రాసాల బాలరాజు, ఏర్రోజు శ్రీనివాస్, చిదురాల ఆంజనేయులు, కొండ్రా కమల్ కుమార్, ఉప్పులూరి రామ్మోహన్, మహ్మద్ కాశీం, చంద్ర మోహన్, గుండేబోయిన యాకయ్య, గంగం దామోదర్ రెడ్డి, జిల్లెల అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి : డీఎస్పీ తిరుపతి

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ కరపత్రాలను సబ్ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ తిరుపతి రావ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో భయం పోగొట్టేందుకు, పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని తమ టాలెంట్ నిరూపించుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహించడమే కాకుండా ఇలాంటి టాలెంట్ టెస్ట్ పెట్టడం చాలా అభినందనీయమన్నారు. జిల్లా కార్యదర్శి కెలోత్ సాయి కుమార్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు నుండి పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్కూల్ అసిస్టెంట్ గిరిజ, జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ సింహాద్రి, పట్టణ నాయకులు భూక్యా రాజేష్, ఎలియాజ్, వినయ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి : ఏఎస్పీ చెన్నయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

కొత్తగా ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్ల జిల్లా పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో నూతనంగా పోలీస్ కానిస్టేబుళ్లగా ఎంపికై శిక్షణార్థం ట్రైనింగ్‌కు వెళుతున్న మొత్తం 137 మంది ఎస్‌సీటీపీసీ అందులో మాహిళా శిక్షణా కానిస్టేబుళ్ల 49, శిక్షణ కానిస్టేబుళ్ల 88 మంది ఎస్‌సీటీపీసీలకు కిట్ ఆర్టికల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌కు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని శిక్షణ కానిస్టేబుళ్లకు సూచించారు.

అనారోగ్యంతో సీఐటీయూ నాయకులు భూక్య శక్రు మృతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణం హనుమంతరావు నగర్ కాలనీకి చెందిన రిక్షా కార్మికుడు సీఐటీయూ నాయకులు భూక్య శక్రు (60) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందారు. సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు, మానుకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్యపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, స్థానిక హనుమంతరావునగర్ కాలనీకి వెళ్లి శక్రు మృతదేహం వద్ద నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా శక్రుకు సీఐటీయూ, సీపీఎం పార్టీతో ఉన్న అనుబంధాన్ని గుర్తుకు చేశారు. సోమయ్య మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు ఉంటే తన రిక్షాకు పార్టీ జెండాను కట్టుకొని ముందు వరుసలో ఉండేవారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి వర్గ చీపిరి యాకయ్య, రావుల రాజు, చాగంటి భాగ్యమ్మ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న, స్థానిక సభ్యులు వేమూరి సర్వయ్య, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.



25న కవన తీగ పుస్తక ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ

కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 25న జనగామలో యువ కవి, సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్ కలం నుండి జాలువారిన కవన తీగ పుస్తక ఆవిష్కరణ పోస్టర్ మంగళవారం గణేష్ వాడలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం ముందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కవి చిలుమోజు సాయికిరణ్, జి.కృష్ణ మాట్లాడుతూ కవులు కళాకారుల ఐక్య వేదిక, స్వేచ్ఛ పబ్లికేషన్స్ జేఎస్కే ట్యూన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విజయ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయికిరణ్ 26వ జన్మదినం పురస్కరించుకొని కవన తీగ పుస్తక ఆవిష్కరణతో పాటు నేటికి 15 లక్షల వ్యూస్ దూసుపోతున్న గుమ్మడిల్ల ఎక్సలెన్సీ అవార్డ్స్ ప్రధానం, విద్యా, సాహిత్య సంగీత కళా రంగాలలోని గురువులకు ఆత్మీయ సత్కారం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విరసం కవి శాఖమూరి రవి, ప్రముఖ సినీదర్శకులు తాళూరి రాజ్ హాజరవుతున్నారని, అలాగే వివిధ జిల్లాల నుండి యుట్యూబ్ ఫేం సింగర్ యాక్టర్స్ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబరాజు యాదగురి, లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహచారి, పొట్టబత్తిని భాస్కర్, దిగోజు నర్సింహచారి, దిగోజు సాంబచారి, డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాథ్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బంజారాల ధీరత్వానికి మూలమే సేవాలాల్

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ



బంజారాల ధీరత్వానికి మూలమే సేవాలాల్ మహారాజ్ అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి కార్యక్రమం స్థానిక ఎస్ఎంఆర్ గార్డెన్‌లో స్థానిక కౌన్సిలర్ వాంకుడోత్ అనిత అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. బాల బ్రహ్మచారి సేవాలాల్ దేశంలోని, ఈనాటి బంజారాల ధీరత్వాన్ని నూరి పోసిందే సేవాలాల్ అని తెలిపారు. శాంతి, సమైక్యత, అహింస, వంటి విషయాలు తెలియజేస్తూ బంజారాల ఎదుగుదలకు ఎంతో కృషి చేశారన్నారు. అలాగే బంజారాల ప్రధాన కోరికైన బంజార భవన్ ఇప్పించడంలో నా వంతు కృషి చేస్తానని చెప్పారు. వచ్చే సంవత్సరం సేవాలాల్ జయంతి మన బంజార భవన్‌లో జరుపుకుందామని హామీ ఇచ్చారు. ఈ కార్యమానికి కన్వీనర్‌గా వినోద్ కుమార్, అతిథులుగా జిల్లా చైర్ పర్సన్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, కౌన్సిలర్‌లు విద్యార్థి యూనియన్ నాయకులు, బంజార నాయకులైన లక్ష్మణ్ నాయక్, వాసు, నాగేందర్, చందునాయక్, ధర్మ బిక్షం, రవి, లచిరాం,సురేష్, శంకర్, దేవి, మంగమ్మ, బుజ్జమ్మ, జ్యోతి,సరస్వతి, విమల పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇంటర్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 28 నుండి మార్చి 14 వరకు నిర్వహించనున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు 19 థియరీ, 46 ప్రాక్టికల్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్షలకు 9546 మంది జనరల్ కాగా, 8541 ప్రాక్టికల్స్‌కు హాజరవుతున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్న పరీక్షలకు ఒక గంట ముందుగా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్‌లను నడపాలన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయాలని, నిరంతర విద్యుత్ సరఫరాకు, పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు శానిటేషన్‌కు చర్యలు తీసుకోవాలన్నారు.వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మికంగా పర్యవేక్షిస్తుందన్నారు. పోలీస్ శాఖపర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా సిబ్బందితో ప్రశ్నపత్రాలు పరీక్షకు అరగంట ముందుగా ఉదయం 8గంటలకు పరీక్షా కేంద్రాలకు అందించడం,జవాబుపత్రాలు ప్యాకింగ్ పటిష్టంగా చేపట్టి పోస్టల్ శాఖకు అందజేయాలన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్న పాత్రల ప్యాకింగ్ జరగాలన్నారు. ఈ సమీక్షలో అదనపు ఎస్పీ చెన్నయ్య, డీఈవో రామారావు, విద్యుత్ డిఈసునితదేవి,ఆర్టీసీ డిఎం శివప్రసాద్, వైద్యశాఖ డాక్టర్ శ్రావణ్ కుమార్, పోస్టల్ శాఖ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఏజెన్సీలో పోలీస్ కూబింగ్ వెంటనే నిలిపివేయాలి

- అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి
- మండలంలో ఎన్డీ నాయకుల ధర్నా

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని ఏజెన్సీలో గ్రామాలపై పోలీసుల దాడులను, ఏజెన్సీలో కూంబింగ్‌లను వెంటనే నిలిపివేయాలి, కొండన్న, సనప పొమ్మయ్య, తొగరు కొమరయ్యతో సహా అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఊకె పద్మ మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు అన్నారు. పూసపల్లి కుట్రకేసును, అక్రమఅ రెస్టులు, కూంబింగ్‌లను నిరసిస్తూ మంగళవారం మండలంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ, బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్‌తో పాటు నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు ఆ తర్వాత నుండి వందలాది మందితో ఏజెన్సీలో కూంబింగ్ నిర్వహిస్తూ, గ్రామాలపై దాడులు చేస్తూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని గత ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ పాలనలో నిర్బంధం కొనసాగుతోందన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రధానకార్యదర్శితో సహా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలోని ముఖ్య నాయకులందరిపై కాంగ్రెస్ ప్రభుత్వం పూసపల్లి కుట్ర కేసును బనాయించిందన్నారు. ప్రజాపాలన అంటూ కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తున్నా పోలీసుల వైఖరిలో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. అరెస్టు చేసిన వారిని రోజుల తరబడి స్టేషన్‌లో నిర్బంధిస్తున్నారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అరెస్టును ఆసరా చేసుకొని పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకులైన చంద్రన్న, సాదినేని వెంకటేశ్వరరావు, గోవర్ధన్, గౌని ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, సీతారామయ్య, సాగర్‌తోసహా సంబంధం లేని అనేక మంది పై కుట్రకేసు బనాయించారన్నారు. టేకులగూడెంలో గ్రామాన్ని దిగ్బంధనం చేసి, జరుగుతున్న పెండ్లిని ఆపుచేసి కల్తీ విష్ణు రావును అప్పగించాలని ప్రజల పై ఒత్తిడి చేశారన్నారు. కొండన్నను 16న అరెస్టు చేసి ఇంతవరకు కోర్టుకు అప్పగించలేదని, పొమ్మయ్య, తొగరు కొమరయ్య, కల్తీ విష్ణురావులను గత 4 రోజుల క్రితం పోలీసులు అదుపులో తీసుకొని ఎక్కడ వుంచింది కూడా తెలియనీయటం లేదన్నారు. తక్షణమే వారిని విడుదల చేయాలని, ఏజన్సీలో పోలీస్ కూంబింగ్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పూసపల్లి కుట్రకేసును ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం, జిల్లాఉపాధ్యక్షుడు గౌని భద్రయ్య, ఏఐకేయంయస్ నాయకులు పాక వెంకన్న, మెంగు భగవాన్, గుండెబోయిన లింగమల్లు, నూతక్కి భూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలవాలి

నవతెలంగాణ-గార్ల



ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా ఇతర అన్ని రంగాలలో రాణిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా డిఐఈఓ సమ్మెట సత్యనారాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు అధ్యక్షతన నిర్వహించిన ఫేర్వెల్ అండ్ స్పోర్ట్స్ డే క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడారు. చదువు అనేది విద్యార్థికి సోషల్ స్టేటస్ కాదని ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అందుకు నిదర్శనమే గత సంవత్సరం జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థి బానోత్ ఆకాష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చదువుకు పేదరికం అడ్డు కాదని ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని మౌలిక వసతులు, అధునాతనమైన అధ్యాపకుల చేత విద్యాబోధన మంచి ఫలితాలకు భవిష్యత్తులో దోహదం చేస్తుందని తెలిపారు. అనంతరం కళాశాలలో ఇటీవల నిర్వహించిన క్రీడాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థులచే నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ అసోసియేషన్ అధ్యక్షులు పి. సదానందం, కార్యదర్శి ఎన్.వీరేంద్ర, బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ యం.రమేష్, డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపకులు, జి.రఘుబాబు, ఈడబ్ల్యు ఆనంద్ కుమార్, బానోత్ జోగ్యానాయక్, వేముల రవీందర్, సిహెచ్.సత్యనారాయణ, జి.సోమన్న, తోట నాగేశ్వరరావు, జి.రాంబాబు, యు.శ్రీనివాస్, ఏ.ప్రసాదరావు, జి.సుజాత, ఎ.స్రవంతి, సంధ్య నాన్ టీచింగ్ సిబ్బంది జి.విమల, డిఎస్‌జిపి అంబేద్కర్, రాజశేఖర్, ముత్తయ్య సత్యనారాయణ, సిద్ధిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

చెరువులు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



చెరువులు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు, గోపాలపురం, బంధం చెరువు, కంబాల చెరువులను అదనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్, నీటిపారుదల, మున్సిపాలిటీ, రెవిన్యూ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ సందర్శించి పర్యవేక్షించారు.గోపాలపురం వద్దకలెక్టర్ గృహ నివాసితులతో మాట్లాడారు. కంబాలపల్లి, బంధం చెరువులకు ఎఫ్‌టిఎల్ ఫిక్స్ చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, నిజాం చెరువుకు ఎఫ్‌టిఎల్ ఫిక్స్ చేయాలని నీటిపారుదల, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి, ఏడి సర్వేయర్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ నర్సింహమూర్తి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, మున్సిపల్ డీఈ ఉపేందర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియం చేసుకోవాలి : అడిషనల్ డీఆర్డీఓ చంద్రశేఖర్

నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినం చేసుకోవాలని జనగామ జిల్లా అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని గిర్ని తండాలో ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధి హామీ పనుల కోసం ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కొలతల ప్రకారం సమయపాలన పాటిస్తూ పనులు చేసుకున్నట్లయితే రోజుకు 272 కూలీ లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామాల్లో ప్రజలు సద్విని చేసుకోవాలని కోరారు. ఏపీవో కుమారస్వామి ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.





నైతికంగా నేనే ఎమ్మెల్యేను - పల్లాది గెలిపే కాదు

- నియోజకవర్గ అభివృద్ధి అంతా నాదే : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల 2023లో ఎన్నికల్లో టిఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచినప్పటికిని అది గెలుపే కాదని నైతికంగా తానే గెలిచానని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు గెలుపు కాదని, ఆయన దొంగ ఓట్లుతో గెలుపొందారని, తానే ఎమ్మెల్యే అని జనగామ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. విచ్చల విడిగా డబ్బులు పంచి తనకు అనుకూలమైన ఆరువేల ఓట్లు డిలీట్ చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను కష్టపడతానని ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర, కరుణాకర్ రెడ్డి, నర్సింగరావు, జక్కుల అనిత వేణుమాధవ్, మండలాధ్యక్షులు చిర్ర సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ పాలనలోనే బంజారాలకు స్వర్ణయుగం : ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గత కేసీఆర్ పాలనలోనే షెడ్యూల్డ్ తెగలైన బంజారాలకు స్వర్ణయుగమైందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు. బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహరాజ్ 285వ జయంతిని మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఆర్డీఓ వాసం రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అధికారులు ఎదో మొక్కుబడిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి చేతులు దులుపుకుందామనే తప్ప, రాజకీయాలకతీతంగా ఐక్య కార్యాచరణతో నిమగ్నమై చేసినట్లు అనిపించడం లేదన్నారు. సామాజికంగా ప్రజల్ని చైతన్యవంతులుగా చేసే వారిని కేసీఆర్ ప్రభుత్వం గుర్తించి గౌరవించారన్నారు. కోయ, లంబాడ, గోండు జాతుల వారిని ప్రత్యేక గుర్తింపునిచ్చి గ్రామ పంచాయితీలుగా ప్రకటించి, పక్కా భవనాలు ఏర్పాటుతో పాటుగా 6 నుంచి 10శాతం రిజర్వేషన్ పెంచి అన్నివిధాలా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతీ నియోజక వర్గానికి రూ. 2కోట్ల వ్యయంతో బంజారా భవన్ ఏర్పాటుకు మంజూరీ వచ్చిందని, స్టేషన్‌ఘనపూర్ స్థలపరిశీలన చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీఓను ప్రత్యేకంగా కోరారు. గతంలోనే మాజీమంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో నియోజక వర్గంలో తండాలకు రూ.70కోట్ల రహదారి అభివృద్ధి పనులు తెచ్చామన్నారు. ఏ అవసరమున్నా తమకు అందుబాటులో ఉండి సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేంకటేశ్వర్లు, డిటి విజయ్ కుమార్, ఆర్ఐ అర్జున్, వైస్ ఎంపిపి భూక్య సరితా నర్సింహ, ఎంపిటిసి బూర్ల లతాశంకర్, గన్ను నర్సింహులు, రాజు, దేవేందర్, నాయకులు భూక్య రమేష్ నాయక్, లకావత్ చిరంజీవి, మాజీ ప్రజాప్రతినిధులు హుస్సేన్ నాయక్, స్వామి నాయక్, రాజేష్ నాయక్, రవినాయక్, భూక్య సంజీవ, వసంత్ నాయక్, సుమన్ నాయక్, నాయకులు కోతి రాములు, ఎడ్ల వెంకటస్వామి, కొడారి కనుకయ్య, నర్సింహ నాయక్, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- వ్యకాసా జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న

నవతెలంగాణ-మరిపెడ

ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి రేషన్‌కార్డుపై 14 రకాల సరుకులు పేదప్రజలకు అందించి ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండలం బురహాన్‌పురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత క్యాంపియన్‌లో భాగంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ సభ్యత్వం చేర్పించారు. అనంతరం రాజన్న మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాల వల్ల కష్టజీవుల జీవన ఆదాయం బాగా పడిపోయి పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్రం కాలరాస్తుందని విమర్శించారు. రెక్కల కష్టం పై ఆధారపడిన నిరుపేదలకు జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్,మండల నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి, వ్యవసాయ కార్మికులు గుగ్గిళ్ళ లక్ష్మమ్మ, వీరస్వామి, సైదమ్మ, ఇద్దమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేడారం భక్తులకు చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మేడారం జాతర ప్రత్యేకత కౌంటర్ వద్ద జాతరకు తరలివెళ్లే భక్తుల సౌకర్యార్థం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను డిపో మేనేజర్ విశ్వనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ద్వారా పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు సిరికొండ విక్రమ్ కుమార్, ఆర్గనైజేషన్ సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

ఆర్టీసీ బస్సులోనే సురక్షితంగాయ ప్రయాణించ వచ్చని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో మేడారం వెళ్లే ఆర్టీసీ బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం వెళ్లేందుకు ప్రతి ఒక్కరు ఆర్టీసీ బస్సులో వెళ్లడం లాభాదాయకమన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం వల్ల మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకుంటారని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా,



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దూడపాక శంకర్,డిప్యూటీ ఆర్‌ఎం శ్రీనివాస్, పరకాల డీఎం రవిచందర్, ఎస్టీఐ కష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి విజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య, మాజీ ఎంపీపీలు వడ్లకొండ నారాయణగౌడ్, రామేశ్వరరావు, బోనాల రాజమౌళి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కష్ణ, ఆర్టీసీ సిబ్బంది ఇన్చార్జి రమేష్, సదానందం, నరేందర్, మోటాపోతుల మహేందర్, రాజేందర్, సాంబయ్య, ఓడెలు, నారాయణ, మాణిక్యం పాల్గొన్నారు.





ఎస్పై భవానీసేన్‌కు అభినందనలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాళేశ్వరం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన భవానీసేన్‌ను మంగళవారం లాడ్జ్ ఓనర్స్ టెంపుల్ ధర్మకర్త అడుప సమ్మయ్య, కామిడి శ్రీనివాస్‌రెడ్డి, శనిగరం తిరుపతిరెడ్డి, శనిగరం శ్రీధర్‌రెడ్డి, వెన్నపురెడ్డి రంజిత్‌రెడ్డి, సతీష్, గందెసిరి రమేష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి చిత్రపటాన్ని ఎస్సైకి అందించి అభినందనలు తెలిపారు.



జాతరలో మెరుగైన సౌకర్యాలు అందించాలి

జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చిట్యాల

మినీ మేడారం జాతర వెంచరామి (పురేడుగుట్ట)కు వచ్చే సందర్శకులకు అధికారులు మెరుగైన సౌకర్యాలు అందించాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండలంలోని వెంచరామి గ్రామ శివారులోని పూరేడుగుట్ట సమ్మక్క జాతర పనులను జేసీ ఈ నెల 21 నుంచి 24వరకు జరిగే జాతర పనుల పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. సందర్శకుల సౌకర్యార్థం రోడ్డు, విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, శానిటేషన్, బట్టలు మార్చుకునే గదులు పార్కింగ్ తదితర పనులను పరిశీలించారు. అనంతరం వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. జేసీ వెంట ఎంపీడీవో రామయ్య, మండల పంచాయతీ అధికారి రామకష్ణ, డిప్యూటీ తహశీల్దార్ శివతేజ, పంచాయత్‌రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుట్ల తిరుపతి, జిల్లా నాయకులు మూలశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.



గుర్తింపు సంఘం వాగ్దానాలు నెరవేర్చాలి

గుర్తింపు ఇచ్చే వరకూ సంఘాలను సమానంగా చూడాలి

- ద బోల్ ఫైనాన్స్ కార్పొరేషన్ కంపెనీ బోగస్ కంపెనీ

- ఎస్సీఈయూ(సీఐటీయూ)

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాలకు గుర్తింపు ఇవ్వలేదని, గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్‌లో ఎస్సీఈయూ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో నరసింహారావు మాట్లాడారు. ఎన్నికలు జరిగి ఇంతకాలమైనా యాజమాన్యం గుర్తింపు సంఘానికి గుర్తింపు పత్రాలు ఇవ్వకుండా జాప్యం చేయడం ఎందుకని, ఆ గుర్తింపు ఇవ్వకుండానే అధికారికంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలను చర్చలకు, సమావేశాలకు యాజమాన్యం ఆహ్వానించడం ఏంటని ఆయన నిలదీశారు. గుర్తింపు జాప్యం జరుగుతున్న తరుణంలో.... గుర్తింపు పత్రాలు ఇచ్చేదాకా అన్ని కార్మిక సంఘాలను సమదష్టితో చూడాలని, ఎన్నికల కంటే ముందు లేబర్ కమిషన్ ఇచ్చిన ఆదేశాలను గుర్తు చేశారు. సింగరేణి ఎన్నికల సమయంలో సెంట్రల్ లేబర్ కమిషన్ (సిఎల్ సి) ముందు అన్ని జాతీయ కార్మిక సంఘాలు గుర్తింపు సంఘం కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉండాలని సంతకాలు చేయగా సీఎల్సీ, డిప్యూటీ సీఎల్సీకి గుర్తింపు సంఘం రెండు సంవత్సరాల కాల పరిమితి మాత్రమేనని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీల గుర్తింపు నాలుగు సంవత్సరాలు కాల పరిమితి ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. యాజమాన్యం దాగుడుమూతలు కట్టిపెట్టి ఇకనైనా వెంటనే గుర్తింపు సంఘానికి గుర్తింపు ఇవ్వడం లేదా అన్ని కార్మిక సంఘాలను సమదష్టితో చూడాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం, ఏఐటీయూసీ, ఐఎన్ టీయూసీల డ్రామాలు కట్టిపెట్టకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని, అవసరమైతే కోర్టులను, లేబర్ కమిషన్‌ను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. 2019లో సీఎం పిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ 227 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన ఫైనాన్స్ కంపెనీ దబోల్ ఫైనాన్స్ కార్పొరేషన్ కంపెనీ ఒక బోగస్ కంపెనీ అని, కార్మికులు కష్టపడి, చెమటోడ్చి సంపాదించిన సొమ్మును బోగస్ కంపెనీలలో పెట్టుబడి పెట్టి కార్మికులకు అన్యాయం చేస్తానంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సీఐటీయూ పోరాటంతో సీఎం పీఎఫ్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కేంద్ర ప్రభుత్వానికి ద బోల్ కంపెనీ పై చర్యలు తీసుకొని, సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేసినట్టు తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు అజయ్ కుమార్, మోకిడి శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీగా అజయ్

భూపాల్‌పల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీగా హాస్పిటల్లో వార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సిగిరి అజయ్ కుమార్‌ను నియమించినట్లు బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య వెల్లడించారు. కార్మిక సంఘాల వ్యవహార శైలి పట్ల విముఖత చెంది కేవలం సిఐటియు సిద్ధాంతాలు, విధి, విధానాలు, వైఖరి పట్ల ఆకర్షితులై సిఐటియు నాయకురాలు ఉమా చొరవతో సంఘంలో చేరడం జరిగిందని అజయ్ తెలిపారు. తనపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.

ఒకే వ్యక్తిని వరించిన ఐదు ఉద్యోగాలు

కోల్‌బెల్ట్‌లో మెరిసిన ఆణిముత్యం వెంకటేష్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీకి చెందిన చెండీ వెంకటేష్‌ను ఒకేసారి ఐదు ఉద్యోగాలు వరించాయి. వెంకటేష్ తండ్రి భీమయ్య భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 గనిలో విధులు నిర్వర్తించి రిటైర్ అయ్యారు. బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన వెంకటేష్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అయి ఏక కాలంలో ఐదు ఉద్యోగాలు సంపా



దించడం విశేషం. టౌన్ ప్లానింగ్ ఓవర్సీస్ ఎగ్జామ్‌లో స్టేట్ సెకండ్ ర్యాంక్, ఏఈఈ 46 ర్యాంక్, గ్రూప్-4లో స్టేట్ 71వ ర్యాంక్, పాలిటెక్నిక్ లెక్చరర్, కెనరా బ్యాంక్ ప్రొబేషనరీ ఆఫీసర్ ఉద్యోగాలు వరించాయి. ఇంకా రెండు ఉద్యోగాలు ఫలితాలు రావాల్సి ఉంది.

పేదల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మండలంలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపనలు

గుడెపల్లిలో రైతులకు అసైన్డ్ భూములకు పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-రేగొండ

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలో పలు అభివద్ధి పనులకు ఎమ్మెల్యే సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. రేపాకపల్లిలో రూ.20లక్షలు, రేపాకలో రూ.30లక్షలు, నాగుర్లపల్లిలో రూ.10 లక్షల, రాయపల్లిలో రూ.10లక్షలు, రంగయ్యపల్లిలో రూ.20లక్షల, లింగాల గ్రామంలో రూ.40లక్షల, కొడవటంచ గ్రామంలో రూ.20లక్షలు, గూడపల్లి గ్రామంలో రూ.10 లక్షలు, బాగిర్తిపేట గ్రామంలో రూ.10 లక్షలు, రేగొండలో రూ.50 లక్షలు, జగ్గయ్యపేటలో రూ.40 లక్షలు, తిరుమలగిరిలో రూ.10 లక్షలు, నారాయణపురంలో రూ.10 లక్షల, వెంకటేశ్వర్ల పల్లిలో రూ.30 లక్షలు, చిన్న కోడే పాకలో రూ.30 లక్షలు, రూపురెడ్డిపల్లి రూ.20 లక్షలు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ నిర్వహించి కుట్టుమిషన్లను అందజేశారు. మండలంలోని గూడపల్లి గ్రామంలో 40మంది రైతులకు 29ఎకరాల 28గుంటల అసైన్డ్ భూములకు పట్టాలను అందజేశారు. గోరుకొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. కొడవటంచ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ మండలంలో సీసీ రోడ్లతో పాటు ప్రతి గ్రామాన్ని అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బాగిర్తిపేట క్రాస్ రోడ్డు నుంచి కొడవటంచ వరకు డబుల్ రోడ్డు నిర్మించేందుకు వారం పది రోజుల్లో శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే రోడ్డు నిర్మాణానికి అయ్యే నిధుల కోసం



ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు.కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివద్ధికి కోటి రూపాయల నిధులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కషి చేస్తానని అన్నారు. ఏ సమస్య ఉన్న తన దష్టికి తీసుకురావాలని తెలిపారు. వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. శంకుస్థాపన చేసిన సీసీ నిర్మాణాలను 10 రోజుల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎంపీపీ పూన్నం లక్ష్మీ రవి, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, నాయకులు నాయినేని సంపత్‌రావు, గాజర్ల అశోక్, పుల్లూరి బాబురావు, బండి మహేందర్‌గౌడ్, సూరం వీరేందర్, గుటోజు కిష్టయ్య, ఇప్పకాయల నర్సయ్య, దుగ్యాల రాజేశ్వరరావు, చిగురుమామిడి కుమారస్వామి, ముల్కనూరు బిక్షపతి, మేకల బిక్షపతి, పట్టేం శంకర్, గండి తిరుపతి, బొజ్జం రవి, మొర్రి అశోక్, ఆకుల మల్లయ్య, హంసారెడ్డి, వళ్లకొండ శ్రీనివాస్ రెడ్డి, ధాట్ల నగేష్, కటకం శంకర్, పోనుగోటి వీరబ్రహ్మం, నాంసనీ రాంబాబు, క్యాతం సదయ్య, బొగ్గి రాజేష్, మందబోయిన రాజయ్య, వీర చంద్రం, కొలెపాక సాంబయ్య పాల్గొన్నారు.

పెండింగ్ ఫైళ్లు లేకుండా చూడాలి

జీఎం (పర్సనల్) హనుమంతరావు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో పెండింగ్ ఫైల్స్ లేకుండా అన్ని క్లియర్ చేయాలని జీఎం పర్సనల్ విభాగపు అధికారులను ఆదేశించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏరియా పర్సనల్ విభాగపు అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో హనుమంతరావు మాట్లాడారు. ఏరియాలో పెండింగ్ ఉన్న కోర్టు కేసులు, సీఎం పీఎఫ్, హెచ్‌ఎల్‌ఆర్‌ఎస్, మెడికల్ కార్డులు, క్వార్టర్ల కేటాయింపులు, ఉద్యోగుల క్రమశిక్షణా చర్యలు, నామినేషన్ ఫారాలను పూర్తి చేయించడం, పదోన్నతులు, డిజిటలైజేషన్ ఆఫ్ సర్వీస్ డాక్యుమెంట్లను కంప్యూటర్లలో పొందుపరిచి ఏవిధంగా చూసుకోవాలని, డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ సమయంలోపేర్లు పంపించేటప్పుడు ఖచ్చితంగా నిబంధనల



ప్రకారం అన్ని రకాల డాక్యుమెంట్లు పరిశీలించాలని ఆదేశించినట్లు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం తెలిపారు. ఈ సమావేశంలో శ్యాంప్రసాద్ డీవైపీఎం డి. సంజీవరావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.



అడిషనల్ డీఆర్డిఓకు సన్మానం

నవతెలంగాణ-గణపురం

ఉపాధి హామీ అడిషనల్ పీడీ వసుమతి, ఎంపీడీవో భాస్కర్‌ను ఉపాధి హామీ సిబ్బంది మంగళవారం సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా గణపురం వచ్చిన అడిషనల్ పీడీ వసుమతి ఉపాధి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని సూచించారు. 100మంది లేబర్‌కు తగ్గకుండా పనులు చేయాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈసీ రాజు టెక్నికల్ అసిస్టెంట్లు శ్రావణ్‌కుమార్, నవ్య, రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్లు శంకర్, రవి, సుజాత, సారంగం, నరసయ్య శారద, శ్రీదేవి, కంప్యూటర్ ఆపరేటర్లు రాంచందర్, దివ్య పాల్గొన్నారు.

మేడారం వెళ్లే వారు బస్టాండ్‌లోనే ఎక్కాలి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మేడారం వెళ్లే వారు గణపురం మండల కేంద్రంలోని అంగడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన బస్టాండ్‌కు వచ్చి బస్సులను ఎక్కాలని డిప్యూటీ ఆర్‌ఎం శ్రీనివాస్, పరకాల డీఎం రవిచందర్, ఎస్‌టీఐ కష్ణకుమారి తెలిపారు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్లే ప్రయాణికులు మహిళలకు ఫ్రీగా తీసుకువెళ్తామని, వారు ఒరిజినల్ ఆధార్, గుర్తింపు కార్డు లాంటిది తీసుకురావాలన్నారు. మగవారికి 200 రూపాయల టికెట్ పిల్లలకు, రూ.120 రూపాయలు ఆఫ్ టికెట్ కేటాయించమన్నారు మండల ప్రజలు ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలన్నారు. ఆర్టీసీ బస్సులను గ్రామాలకు పంపించలేమని, ఎవరైనా బస్టాండ్ వద్దకు వచ్చి బస్సు ఎక్కాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ఇన్చార్జి రమేష్, సదానందం, నరేందర్, మోటాపోతుల మహేందర్, రాజేందర్, సాంబయ్య, ఓడెలు, నారాయణ, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రానికి చెందిన ఆకుల మల్లయ్య (48) అనే గీత కార్మికుడు సోమవారం రాత్రి తాటిచెట్టు మీది నుండి పడి చేయి విరిగింది. మల్లయ్య రోజువారీలాగే తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో చెయ్యి విరిగింది. దీంతో తోటి కార్మికులు మల్లయ్యను ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ మల్లయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్యగౌడ్, మాజీ అధ్యక్షులు మార్క కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, అరెల్లి శంకర్‌గౌడ్, బూర రాజగోపాల్‌గౌడ్, రవిగౌడ్, బత్తిని విష్ణుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో 17వ వార్షికోత్సవ వేడుకలను గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కుంకుమ పూజలు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాడగాని వీరస్వామి జ్ఞాపకార్థం ఆయన కుమారులు మాడగాని సురేష్, మాడగాని నరేష్ గౌడ్‌లు ఆలయంలో ఏర్పాటు చేసిన ఆర్చి గేటును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు.

బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ తహసీల్దార్ లక్ష్మీరాజయ్య బదిలీపై ములుగు జిల్లాకు వెళ్తున్న సందర్భంగామంగళవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇన్‌చార్జి బాధ్యతలను డిప్యూటీ తహసీల్దార్‌కష్ణకు అందజేశారు.

పరీక్షా కేంద్రాల్లో వసతులు కల్పించాలి



అసిస్టెంట్ డైరెక్టర్ ముద్రమల్ల రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

మార్చి నెలలో జరగబోయే పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముద్దమల్ల రాజేందర్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోజయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్, "సి" సెంటర్ కస్టోడియన్, మండల విద్యాధికారులకు, రూట్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పరీక్షల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని, నిర్లక్ష్యం వహించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్ లకు, డిపార్ట్మెంటల్ ఆఫీసులకు, "సి" సెంటర్ కస్టోడియన్ లకు, రూట్ ఆఫీసర్లకు కుసుమ కష్ణమోహన్ శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణలో ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్లో భద్రపరచడం ప్రతిరోజు తీసుకొని వెళ్లి పరీక్షలు నిర్వహించడం మళ్లీ వాటిని పోస్టాఫీసులో ఎలా డిపాజిట్ చేయాలో, రికార్డుల నిర్వహణ తదితర అన్ని అంశాలను కూలంకషంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చిట్యాల ఎంఈవో కొడపాక రఘుపతి, సీఎమ్ఓ అనవేని కిషన్‌రావు, ప్లానింగ్ ఆఫీసర్ దుప్పటి రాజగోపాల్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ దుగ్గెల కరుణాకర్, డీసీఈబీ సహాయ కార్యదర్శి శనిగరపు భద్రయ్య పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ స్వాధీనం

ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. సోమవారం అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు చిట్యాల శివారులోని గ్యాస్ గోదాం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా నవాబుపేట నుండి ఇసుక లోడ్ ట్రాక్టర్ వస్తుండగా ఆపి పత్రాలు తనిఖీ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు తేలడంతో ట్రాక్టర్ డ్రైవర్ ప్రవీణ్, ఓనర్ తీగల నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఇసుకను అక్రమంగా రవాణా చేసే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-రేగొండ

రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ రేగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైంది. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులు ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్, తెలంగాణ బయాలజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. టాలెంట్ టెస్ట్ లో జిల్లాలో 20పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. రేగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కోలేపాక అంజి వర్షిని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఫోరం



ప్రతినిధులు రగోత్తరెడ్డి, రాజబాబు, ప్రభాకర్‌రెడ్డి, రాధాకష్ణలు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన అంజివర్షినిని జిల్లా విద్యాధికారి రామ్ కుమార్, జిల్లా అడిషనల్ డైరెక్టర్ రాజేందర్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని లక్ష్మీ ప్రసన్న అభినందించారు. అంజి వర్షిని తోపాటు సైన్సు ఉపాధ్యాయులు రాధాకష్ణ సాంబశివుడు రంజాన్లను అభినందించారు. రాష్ట్రస్థాయిలో జరిగే సైన్స్ టాలెంట్ టెస్ట్ లో అంజి వర్షిని పాల్గొననున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం వైనాల దేవేందర్, శ్యాంసుందర్ రెడ్డి, సంధ్యారాణి, సాంబయ్య, శ్రీలత, కోటి, అనసూయ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో ఇంఫాక్ట్ ఆఫ్ సింగిల్ యూజ్ ఆఫ్ ప్లాస్టిక్ ఆన్ నేచర్ అనే అంశంపై మంగళవారం జిల్లా స్థాయిలో డ్రామా పోటీలు నిర్వహించారు. తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి, పర్యావరణ పరిరక్షణ, శిక్షణ పరిశోధన కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో, తెలంగాణ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో ఇంఫాక్ట్ ఆఫ్ సింగిల్ యూజ్ ఆఫ్ ప్లాస్టిక్ ఆన్ నేచర్ అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ బాలికలు విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన నిర్వహించి మూడో స్థానంలో నిలిచి నగదు బహుమతిని డీఈవో చేతుల మీదుగా అందుకున్నారు.



ఈ పాఠశాల నుంచి విద్యార్థులు అంజలి, సాయి ప్రదీప్తిక, ఎండీ నస్రా, ఎండీ రిమ్షా, ఎం పావని పాల్గొన్నారు. విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయుడు మడక మధు గైడ్‌గా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు సత్యం,ఉపాధ్యాయులు అభినందించారు.

అమ్మాపురంలో అమ్మవార్ల జాతర

నవతెలంగాణ-నర్మెట్ట

అమ్మాపురంలో అమ్మవార్ల జతరకు అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు జాతరకు వచ్చిన బక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. గత 10 సంవత్సరాలుగా అమ్మవార్ల జాతర వైబవంగా నిర్వహించడం విధితమే. మేడారంలో జరిగే సమ్మక్క, సారలమ్మ జాతర అతివైభవంగా జరుగుతున్న తరుణంలో అమ్మాపురం గ్రామంలో కూడ అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో దర్శించుకోవడం జరుగుతుంది. కోయా పూజరులు వేదమంత్రాలతో అమ్మవార్లను గద్దెల మీదకు తీసుకువచ్చి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుంది. మాజీ సర్పంచ్ కుంటి జగన్, మాజీ ఉపసర్పంచ్ బైరగోని లక్ష్మయ్య గౌడ్, ఎంపిటిసి లింగాల లక్ష్మి సిద్దయ్య మాజీ ఎంపిటిసి బైరగోని సురేందర్ గౌడ్, కుంటి రమేష్, గ్రామ పెద్దలు బర్రె భూపాల్ రెడ్డి, బోగ అంజయ్య, గంగం సుధాకర్ రెడ్డి, బైరగోని రవి, మేరుగుల చంద్రయ్య, కనకయ్య, చెక్కిల రాజు, బైరగోని రాజు, బర్రె గోపాల్ రెడ్డి, వల్లాద్రి మదుసుదన్ రెడ్డి, రాజు, బాల్నర్సయ్యతో పాటు గ్రామప్రజలు, భక్తులు నిర్వహించుకునేందుకు కృషి చేస్తున్నారు.





బొడ్రాయి వార్షికోత్సవానికి ఏర్పాట్లు

- చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో ఈనెల 24, 25న నిర్వహించే బొడ్రాయి వార్షికోత్సవ వేడుకల ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తున్నట్లు చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ బొడ్రాయి వార్షికోత్స వ వేడుకలకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మాలె నాగేశ్వర్ రావు, ఘనపురపు అంజయ్య, ఎడ్ల రమేష్, ఎడ్ల వేణు మాధవ్, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, కర్పూరపు గోపి, జంగాల సదాశివుడు, తునగర్ ఈశ్వర్, ఆకుల నవీన్ పాల్గొన్నారు.



మల్లన్నగండి జాతర బందోబస్తుకు సహకరించాలి : వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ పంచాయితీ పరిధిలో నేటి నుంచి 25 వరకు జరిగే మల్లన్న గండి శ్రీ సమ్మక్క, సారలమ్మ మినీ మేడారం జాతరకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చొరవ తీసుకోవాలని వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం జాతరలో భక్తుల సౌకర్యార్థం చేసే ఏర్పాట్లను సీఐ ముస్క రాజుతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు నూతన సీఐ రాజును మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, జాతర చైర్మన్ కోరుకొప్పుల మహేందర్, మాజీ సర్పంచ్ మార్క శ్రీను, మాజీ ఉపసర్పంచ్ రాములు, గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి, ఐలోని కిరణ్, బలిజ రాజు, దామర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బీసీ తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం హర్షణీయం

- పట్టణాధ్యక్షులు కోడూరు మహాత్మ చారి

నవతెలంగాణ-బచ్చన్నపేట



బీసీ కులగణన కోసం తీర్మానాన్ని ప్రవేశపెట్టడం సంతోషకరమని కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు కోడూరు మహాత్మచారి, మండల సీనియర్ నాయకులు దిడ్డి రమేష్ అన్నారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని, బీసీ కుల గణన కోసం తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం చాలా సంతోషకర విషయమని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు లక్కర్స్ వెంకటేశం,పట్టణ కోశాధికారి మినులాపురం సిద్ధులు,బీసీ సెల్ అధ్యక్షులు దాచపల్లి నర్సింగరావు, దాచేపల్లి రాజయ్య, బొమ్మెన రాజయ్య గౌడ్, దేవరకొండ రమేష్, అవధూత శ్రీనివాస్, గోలి బుచ్చిరాజ్, మేక కొమురయ్య, రాగిరు సత్తయ్య, మల్లం శ్రీనివాస్, వెంకన్న, బోసాని బాలరాజు, ఎద్దు నాగయ్య, బేటి కృష్ణమూర్తి, బుర్ర సత్తయ్య, మల్యాల శ్రీనివాస్, పెద్దటి యాదగిరి, పెద్దటి శ్రీనివాస్, సూత్రమైన రామకృష్ణ, వలబోజు భాస్కరాచారి, నీల మల్లేశం, పెనువెల్లి వెంకటేష్, మచ్చ సుధాకర్, బండారి మల్లయ్య, కంటెం కరుణాకర్, ఎనువుల కుమార్, ఎనుగుల కనకయ్య, బోసాని మల్లయ్య పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటేలో కస్తూర్బా బాలికల ప్రతిభ

నవతెలంగాణ-బచ్చన్నపేట



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బచ్చన్నపేట కస్తూర్బా బాలికలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. నిరంతర శ్రమ, సాధన, పట్టుదలతో విజేతలుగా నిలిచి బంగారు, రజత పతకాలను సాధించి ప్రశంసలందుకున్నారు. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమి ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో బాల బాలికలకు ఆదివారం జాతీయ స్థాయిలో ఓపెన్ కరాటే, తైక్వాండో ఛాంపియన్ షిప్-2024 పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో పాల్గొన్న బచ్చన్నపేట కస్తూర్బా బాలికల విద్యాలయం విద్యార్థినులు కరాటే విభాగంలో బచ్చన్నపేట కస్తూర్బా పాఠశాలకు చెందిన కె.వర్షిని, జి.సందీప్తి, జశ్వంతీలతో పాటు మరో ఏడుగురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఒ.సంజన, జి.నవ్యశ్రీ, కె.జనావి (8వ తరగతి విద్యార్థులు) మొత్తం 8 సిల్వర్ పతకాలును సాధించారు. అలాగే బార్గావి, అనుశ్రీ, సాత్వికలతో పాటు మరో ఐదుగుగు బ్రాన్స్ పతకాలు సాధించారు. విజేతలకు రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమి వ్యవస్థాపకురాలు లక్ష్మీ రవి బంగారు, రజత పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకాడమి జిల్లా అధ్యక్షుడు దోంతుల ప్రణయ్, కస్తూర్బా ప్రిన్సిపాల్ గీత, కస్తూర్బా పీఈటీ శైలజా విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు శ్రీనాథ్ ఎంపిక

నవతెలంగాణ-జనగామ



జనగామలో గౌతమ్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి గుల్ల శ్రీనాథ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ పిఈటి శ్రావణ్ కుమార్ తెలిపారు.ఈనెల 11న ధర్మకంచ మినీ స్టేడియంలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్‌లో శ్రీనాథ్ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న శ్రీనాథ్‌ను పాఠశాల డైరెక్టర్ మోతే సురేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ అహ్మద్ పాషా, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

తండావాసులకు శాపంగా డంపింగ్ యార్డు..!

- చెత్తను తగులబెట్టడం ద్వారా వస్తున్న పొగ
- శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బంది - 8 మంది మృతి
- డంపింగ్ యార్డ్‌ను తరలించండి

నవతెలంగాణ-తొర్రూరు

తొరూరు పట్టణ శివారులో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న తండావాసులకు శాపంగా మారింది. డంపింగ్ యార్డ్‌లో ఉన్న చెత్తను తగులబట్టడం ద్వారా వస్తున్న పొగతో ఆ తండావాసులు అల్లాడిపోతు న్నారు.ఈపొగ ద్వారా ఉపరితిత్తుల్లో నంజు, దగ్గు,శ్వాసకోశ వ్యాధులు, జ్వరాల బారిన పడుతున్నారు. ఈగలు, దోమలు, దుర్వాసన వ్యాప్తి చెందుతుంది. పలుమార్లు ధర్నాలు నిరసనలు తెలిపారు. ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి వచ్చి చూసి వెళ్లారు. కానీ సమస్య సమస్యగానే ఉంది.

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు పట్టణ శివారులో ఉన్న 110 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ పంచాయతీ భూమి 17 ఎకరాలు ఉంది. దీనిలో 5 ఎకరాలు గిరిజనులకు అసైన్డ్ అయింది. మిగిలిన 12 ఎకరాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని 2014లో భూమి పూజ చేశారు. రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. అటు తర్వాత క్రమంగా తొర్రూరు పట్టణంలోని చెత్తను ఆ ఖాళీ స్థలంలో పోయడం మొదలుపెట్టారు. మున్సిపాలిటీ ఏర్పాటు అయిన తర్వాత ప్రతిరోజు సుమారు ఐదు టన్నుల వరకు చెత్త సేకరణ జరుగుతుంది. దీనిలో తడి, పొడి చెత్త వేరు చేయడానికి, వర్మి కంపోస్టు తయారు చేయడానికి 9 లక్షల రూపాయల వ్యయంతో రెండు షెడ్లు నిర్మించారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నాయి. రోజురోజుకు సేకరిస్తున్న చెత్త డంపింగ్ యార్డులో గుట్టలుగా పేరుకుపోయింది.ఈ చెత్తకు నిప్పు పెట్టడం ద్వారా వచ్చే పొగ పక్కనే ఉన్న హచ్చు తండాను కప్పేస్తుంది. ప్రతిరోజు సేకరిస్తున్న చెత్త గుట్టలుగా పేరుకుపోయి వర్షాకాలంలో దుర్గంధ వాసన, ఈగలు, దోమలు, ఎండాకాలంలో వస్తున్న పొగతో తీవ్ర అనారోగ్యాల పాలు అవుతున్నామని తండావాసులు వాపోయారు. అచ్చుతండాలో 1600 జనాభా ఉంది. 720 మంది ఓటర్లు ఉన్నారు. 350 కుటుంబాలు ఉన్నాయి. ఈ పొగ ద్వారా వివిధ రకాల రోగాలు సంభవించి గత మూడు నెలల్లో 8 మంది మృతి చెందినట్లు తండావాసులు ఆరోపించారు. డంపింగ్ యార్డ్ ద్వారా వచ్చే పొగ తండాను కమ్మేస్తుంది. ఉదయం సాయంత్రం వేళల్లో విపరీతమైన పొగ రావడం వలన దారి కూడా కనిపించదని తండా ప్రజలు తెలిపారు. గత సోమవారం మున్సిపల్ సిబ్బంది చెత్తను తరలిస్తుండగా తండావాసులు అడ్డుకున్నారు. ఈ ప్రాంతం నుండి డంపింగ్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. దానికి అడ్డంగా కర్రలను వేశారు. ఉన్నతాధికారులు పరిశీలించి డంపింగ్ యార్డును ఈ ప్రాంతం నుండి తరలించేవరకు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

డంపింగ్ యార్డులో గుట్టలుగా పడి ఉన్న చెత్త



చెత్తను తగులబెట్టడం ద్వారా వస్తున్న పొగ



రోగాల బారిన పడుతున్నాం: బానోతు వీరన్న, తండావాసి



తండాకు పక్కనే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వలన యాడ్ నుండి వ్యాపించే పొగ దుర్వాసనవల్ల తండా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.గత మూడునెలల కాలంలో8 మంది అనారోగ్యంతో మృతి చెందారు.మున్సిపల్ అధికారులకు, పాలకమండలికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. గతంలో అధికారులు చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి తడి చెత్త పొడి చెత్త వేరు చేసేందుకు పెద్ద మిషిన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. తక్షణమే డంపింగ్ యార్డ్‌ను ఇక్కడి నడి తరలించాలి.

పొగతో ఊపిరాడడం లేదు : బానోతు స్వరూప, తండావాసి



డంపింగ్ యార్డులో చెత్త తగలబెట్టడం ద్వారా వ్యాపిస్తున్న పొగతో తండావాసులకు ఊపిరాడడం లేదని, ఒక కారణంగా రాత్రిపూట నిద్ర పట్టడం లేదు. శ్వాస కోసం సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. చిన్న పిల్లలకు జ్వరాలు వస్తున్నాయి. ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్య ఏర్పడుతున్న పట్టించుకోవడం లేదు.

కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతాం : మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, తొర్రూరు



2020-23లో 50 లక్షల రూపాయలు టియుఎఫ్ఐసి నిధులు కేటాయించి టెండర్లకు పిలిచాము. మూడుసార్లు టెండర్లు నిర్వహించాము. ఎవరు ముందుకు రాలేదు. ప్రస్తుతం 14వ ఆర్థికసంఘం నిధులు పదిలక్షల రూపాయల వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. జిల్లా అధికారుల సహకారంతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతాం.

గణితం టాలెంట్ టెస్టులో ఓయాసిస్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రముఖ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్‌లో మండల కేంద్రంలోని ఓయాసిస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రతిభను కనబర్చారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన అభినందన సభలో ప్రముఖ మేధావి, లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాష్ నారాయణ, ఎస్ఆర్ఎఫ్ వ్యవస్థాపకులు తుమ్మల అమరీష్ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఆపాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాలలో 7వతరగతిలోనే రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులు కె.శివ, జిల్లాస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులు కె.చరణ్, డి.అభినయ, సీహెచ్ మహన్య, జి.శాన్విక, కే.హర్షితను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం కమ



లాకర్, భానుప్రకాష్, రవీందర్, కీర్తి ప్రసాద్, శ్రీలత,స్రవంతి అభినందించారు.

కాంపౌండ్ నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయింపు

- మున్సిపల్ చైర్మన్ కమిషనర్ రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యాడ్‌కు కాంపౌండ్ నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శాంతి కుమార్‌తో కలిసి మాట్లాడుతూ కాంపౌండ్ నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధులను నుండి కేటాయించడం జరిగిందన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో ఉన్న డంపింగ్ యార్డ్ కొనసాగింపుకు ప్రజలు పూర్తిగా సహకరించాలన్నారు. టియుఎఫ్ఐడిసి నిధుల నుండి 50 లక్షలు పబ్లిక్ టెండర్‌కు పంపడం జరిగిందన్నారు.గత15 సంవత్సరాల నుండి సహకరిస్తున్నట్లు ప్రజలు ఇప్పుడు సహకరించాలని కోరారు. మున్సిపల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామ



న్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్ రావు, నాయకులు ధారావత్ జై సింగ్ నాయక్, కర్నే నాగరాజు, మన్నూరు ఉమా తదితరులు పాల్గొన్నారు.

నూనవత్ రాధ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు



మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు కాంగ్రెస్ మహిళా మండలి అధ్యక్షురాలు ఎండి రేష్మ మౌలానా తెలిపారు. మండలంలోని మదనతుర్తి గ్రామంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఎండి రేష్మా ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకను పురస్కరించుకొని కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గభవాని తండా మాజీ సర్పంచ్ కైలా భిచ్చునాయక్, మండల ప్రచార కార్యదర్శి ఎండి మౌలానా, సునీత, కమలమ్మ, సంధ్య, కవిత, సుప్రీకా తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొడకండ్ల



మండలకేంద్రానికి చెందిన కట్ట నరసయ్య తండ్రి అనారోగ్యానికి గురై మృతి చెందగా 1990-91 బ్యాచ్‌కి చెందిన తోటి మిత్రులు 11 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

జిరాక్స్ షాపులో దొంగల బీభత్సం

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని రామాలయం సమీపంలో ఎంఆర్ఎం కంప్యూటర్, జిరాక్స్ షాపులో దొంగలు పడి 4 లక్షల నగదు, షాపులోని సామాగ్రి ధ్వంసం చేసి బీభత్సం సృష్టించారు.బాధితుడు మోహన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాపు వెనుక భాగం నుంచి దొంగలు షాపులో దూరి నూతన ఇంటి నిర్మాణం కోసం షాపులో దాచుకున్న 4 లక్షల నగదుతో పాటు, కంప్యూటర్, ఇన్వర్టర్, సీపియూ దోచుకెళ్లి, జిరాక్స్ మిషన్, లామినేషన్ మెషిన్‌లపై యాసిడ్ పోసి ధ్వంసం చేసినట్లు వీటి విలువ సుమారు 3 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ సంఘటన పై పోలీసులు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం ఆధారంగా విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

యువకుని పై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

మైనర్ బాలిక అదృశ్యానికి కారణం అయిన యువకుడి పై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్ జీనత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై జీనత్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు మాయ మాటలు చెప్పి వెంట తీసుకుని పోగా బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి బాలిక అదృశ్యానికి కారణం అయిన యువకుడి పై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులుగా ఫైండ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులుగా ఫైండ్ల శ్రీనివాసులు ప్రకటిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఫైండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాజ్య వర్ధన్ రెడ్డి, యాప సీతయ్య, జయపాల రెడ్డి, శ్రీ రాచకొండ కొమురయ్యలకు కృతజ్ఞలు తెలిపారు.

నూతన సీఐని కలిసిన దళిత నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ముస్క రాజును మంగళవారం దళిత సంఘాల రాష్ట్ర నాయకులు కలకోల యాదగిరి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ కుమార్, జీడి రామచందర్, రాజారపు ఏలీయా, మారపాక వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



బోగస్ ఓట్లతో గెలిచినట్లు నిరూపించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

పల్లా బోగస్ ఓట్లతో గెలిచినట్టు నిరూపించాలని బచ్చన్నపేట టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని రోజుల నుండి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచిండనడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రజలఆదరణతో ప్రజల ఓటుతో గెలిచిన ఎమ్మెల్యే పల్లాపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో దుర్గమ్మ గుడి వద్ద రేపు 10 గంటలకు ప్రమాణం చేద్దాం రమ్మని కొమ్మూరి ప్రతాపరెడ్డికి సవాల్ విసిరారు.

మోసంతో గెలిచిన గెలుపు గెలుపేనా..!

మోసంతో గెలిచిన గెలుపు గెలుపేనా అని బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకులు నూకల బాల్రెడ్డి, జిల్లెల దయాకర్ రెడ్డిలు అన్నారు. ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని బోగస్ ఓట్లను సృష్టించి, కాంగ్రెస్‌కి అనుగుణంగా ఉన్న వారి ఓట్లు తొలగించి అక్రమ దారిలో గెలిచిన పల్లాది గెలుపేనా అని అన్నారు. ప్రజాక్షేత్రంలో ఇప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ గెలిచి చూపించాలన్నారు. అప్పుడు తన ఓటు బ్యాంకింగ్ ఎంత ఉందో తెలుస్తుందన్నారు. జనగామ నియోజకవర్గం అభివృద్ధి కొమ్మూరి ప్రతాప్ రెడ్డితోనే సాధ్యమని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొమ్మూరి చేసిన అభివృద్ధి తప్ప బిఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు చేసింది ఏం లేదని అందుకే బిఆర్ఎస్‌కి ప్రజలు వీఆర్ఎస్ ఇచ్చారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎలక్షన్ల ముందు చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా నాలుగు పథకాలు అమలు చేసి, మాట నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు.

ప్రవీణ్ కుమార్‌ను కలిసిన ప్రవాస డోర్నకల్ అసెంబ్లీ వాసులు

నవతెలంగాణ-మరిపెడ



బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ప్రవాస డోర్నకల్ అసెంబ్లీ వాసులతో మర్యాద పూర్వంగా మంగళవారం కలిసినట్లు ఆ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ప్రవీణ్ కుమార్ బయోపిక్ ద్వారా నిర్మించిన చిత్రాన్ని తన అభిమానులతో కలిసి చూడబోతున్న సందర్భంగా డోర్నకల్ బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట గుగులోత్ నితిన్ నాయక్, బంధు పరశురాములు, మోర రమేష్, గుగులోత్ రామారావు, ఐనాల వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించుకోవాలని జగద్గురు గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రణవానంద స్వామి తెలిపారు. మంగళవారం మండలంలోని వెలికట్ట శివారులో జగద్గురు గీత ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మనో నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో విశ్వశాంతి యజ్ఞంను చేపట్టారు. ప్రణవానంద స్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక జీవితం గడపడం ద్వారా అపారమైన ఆరోగ్య ప్రయో జనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థ స్వామి, చీరాల స్వరాజ్య ప్రచారకులు ప్రణవానంద స్వామి పాల్గొన్నారు.

గీతాకార్మికుడికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన మినుముల ఎల్లయ్య అనే కల్లు గీతాకార్మికుడు మంగళవారం తాటిచెట్టు పైనుంచి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లయ్య రోజూలాగే తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా మోకు జారి కిందపడిపోయాడు. తీవ్రగాయాలు కాగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.



మంత్రి సీతక్కను విమర్శించే స్థాయి ప్రతిపక్షాలకు లేదు

ఐఎన్‌టీయూసీ ములుగు జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను విమర్శించే స్థాయి గల్లి నాయకులు, ప్రతిపక్షాలకు లేదని ఐఎన్‌టియుసి ములుగు జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతక్క జీవిత చరిత్రను పరిశీలించి విమర్శ చేసే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. మచ్చలేని గిరిజన మహిళ నాయకురాలు సీతక్క అన్నారు. అందుకే ఆమెను ప్రజలు ములుగు నియోజకవర్గంల మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా కరోనా సమయంలో ప్రజలకు అండగా మంత్రి సీతక్క నిలిచారని గుర్తు చేశారు. తెలంగాణ కుంభమేళా అయిన మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా దిగజారుడు రాజకీయాలు చేయవద్దని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని హితవు పలికారు.

మేడారంలో రూ.105 కోట్ల నిధులతో జాతర పనులు

జాతరకు అన్నీ ఏర్పాట్లు పూర్తి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ -ములుగు/తాడ్వాయి



రాష్ట్ర ప్రభుత్వం మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను గిరిజన సాంప్రదాయాల నడుమ అంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లలో పూర్తి చేసింది. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు జరగద్దనే సంక ల్పంతో రాష్ట్ర ముఖ్య మంత్రి 105 కోట్ల నిధులను మంజూ రు చేశారు. తెలంగాణలో మహా కుంభమేళగ ప్రసిద్ధి గాం చిన అతి పెద్ద గిరిజన జాతర రెండేళ్లకొకసారి మాఘ మా సంలో నాలుగు రోజుల పాటు జరుగుతుంది. ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోపతండాలాగు తరలి వస్తారు. ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. ఇప్పటికే 58 లక్షలకు పైగా భక్తులు తల్లులను దర్శించుకున్నారు. ఈ ఏడాది సు మారు రెండు కోటి లక్షలమంది తల్లులను దర్శించుకొ నున్నట్లు ప్రాథమిక అంచనా వేశారు. భక్తుల తాకిడికి అను గుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు చేసింది. మేడారంలో తాత్కాలిక ఏర్పాట్లతో పాటు ఈ ఏడాది శాశ్వత ఏర్పాట్ల పైనే ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించింది. ఇప్పటికే భక్తులకు వివిధ శాఖల ద్వారా నివాసానికి ఉన్న షెడ్లతోపాటు అదనంగా షెడ్ల నిర్మాణం చేశారు. వరంగల్ నుండి మేడారం మార్గంలో మూడు షెడ్లు ఒక్కోటి 1.65 కోట్లతో నిర్మాణం చేపట్టారు. మేడారంలో తల్లులు గద్దెలకు చేరడానికి ముందు రోజు నుండి తిరిగి వనం లోకి వెళ్లేవ రకు నాలుగు రోజుల పాటు గుడారాలు వేసుకొని అమ్మ వార్ల సన్నిధిలో ఉండడం ఎప్పటి నుండో వస్తున్న ఆన వాయితీ. ఈ మేరకు గుడారాలతో సందర్శకులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం, జిల్లా యంత్రంగం ముందు చూపుతో నివాసాలు ఏర్పాట్లు చేశారు. జాతర నిర్వహ ణకు. తాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, బ్యాటరీ ట్యాప్స్, అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివద్ధి, క్యూలైన్ ఏర్పాటు తదితర అనేక ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో అనేక మార్లు పర్యటించి గత జాతర అనుభవాలను పరిగణనలోకి తీసుకొని లో పాలను సరిదిద్దుకుంటు ఏర్పాట్లు చేశారు. జాతరకు ముందు ఏర్పాట్లను మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక శ్రద్ధ తో పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తూ పనులు పూర్తి చేశారు. ఉన్నతాధికారులు పలుమార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించారు. రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, బీసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా మేడారం పర్యటించి పనులను పరిశీలించడం ద్వారా ప్రభుత్వం జాతరకు ఇచ్చిన ప్రాముఖ్యత స్పష్టం అవు తోంది. మొత్తంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా జాత రను విజయవంతం చేసేందుకు అన్నీ శాఖలు సమన్వ యంతో పనులు పుర్తి చేశారు. రవాణా వ్యవస్థను నియం త్రించేందుకు యంత్రాంగం వాహనాల పార్కింగ్ స్థలాలను గద్దెలకు దూరంగా ఏర్పాటు చేయడం, రోడ్ల వెడల్పు, నూతన రోడ్లు, మరమ్మత్తులు చేసి ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకున్నారు.

జాతరలో నిరంతర నిఘా:

జాతర మొత్తం లో 300 ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. జాతర నిర్వహణను పర్యవేక్షించేందుకై 300 సి సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి సెంట్రల్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షిస్తున్నారు. భక్తు లకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అం దించేందుకు ఆలయ పరిసర ప్రాంతాలను 10 జోన్లు, 38 సెక్టార్లు, 60 సబ్ సెక్టర్లుగా విభజించి సెక్టార్ల వారీగా అధికారులు సిబ్బందిని నియమించారు. సెక్టోరల్ అధి కారులకు ఇచ్చిన వాకిటాకీ ద్వారా వివరాలు తెలుసు కుం టూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. దాదా పు 16వేలమంది ఉద్యోగులు మేడారం విధులు నిర్వహిస్తున్నారు.

రవాణా శాఖ :

భక్తుల రవాణాకు ఆర్టీసీ ద్వారా 6000 బస్సులను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం రవాణా సౌకర్యాలు కల్పిం చేందుకు రూ.2కోట్ల25 లక్షల నిధులు మంజూరు చేసింది. తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాల, టికెట్ బుకింగ్ కౌంటర్లు, లైటింగ్, రైలింగ్, త్రాగు నీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు చేసి రవాణాకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.

ఆర్‌డబ్ల్యుఎస్ :

ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ ద్వారా 13 కోట్ల 50 లక్షలతో పనులు చేపట్టారు. 17 ఇన్ ఫిల్టరేషన్ వెల్స్, 495 ప్రాం తాలలో 5000 ట్యాప్స్ ఎర్పాటు చేశారు. విద్యుత్ అంత రాయం కలగకుండా 40 జనరేటర్లు ఎర్పాటు చేశారు. అదే విధంగా 8400 తాత్కాలిక మరుగుదొడ్లు 500 ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. అలాగే 7 ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పా టు చేసి తాగునీరు అందిస్తున్నారు. మరుగుదొడ్ల ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు 300 మంది సిబ్బందిని నియమించారు.

పంచాయతీరాజ్:

జాతరకు లక్షల సంఖ్యలో బక్తులు వస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం ఇక్కడ పెద్ద సవాలు. పారిశుధ్యం పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పారిశుధ్య నిర్వహణకు 4 వేల కార్మికులను ఎర్పాటు చెసింది. పారిశుధ్య నిర్వహణకు మేడారంకు ఆవల డంపింగ్ యార్డులు అదేవిదంగా మేడారం పరిసర ప్రాంతాల్లో 300 మిని డంపింగ్ యార్డులు ఏర్పాటు చేశారు. పారిశుధ్య కార్మికులతో గద్దెల వద్ద, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విదంగా చర్యలు తీసుకుంటున్నారు.

విద్యుత్ శాఖ:

మేడారం జాతరలో నిరంతరం విద్యుత్ సరఫరాకు 3 కోట్లు 97 లక్షలు రూపాయలతో పనులు చేపట్టారు. నుతనంగా 210 ట్రాన్స్ఫార్మర్ల విద్యుత్ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ అందిస్తుంది.

వైద్య శాఖ :

భక్తుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్య శాఖ విస్తత ఏర్పాట్లు చేసింది. మేడారం కల్యాణ మండపంలో కోటి రూపాయలతో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి 25 మంది వైద్యులు అలాగే 120 మంది వైద్యాధకారులు, 857 పార మెడికల్ సిబ్బందిని నియమించారు. అదే విధంగా మేడారం పరిసర గ్రామాల్లోను 75 వైద్య శిబిరా లను ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. అంతే కాకుండా క్యూ లైన్ల వద్ద మినీ క్యాంపులు ఏర్పాటు చేశారు. తాడ్వాయి లో 10 పడకలు, పస్ర లో 5 పడకల ఆసుపత్రుల తోపాటు 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేశారు. ఈ జాతరలో ప్రత్యేకంగా 30 మొబైల్ అంబులెన్స్ లను ఎర్పాటు చేశారు.

పోలీస్ శాఖ :

మేడారం లో శాంతి బద్రతల పరిరక్షణకు, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 12 వేల పోలీస్ సిబ్బందితో 300 సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో జాతర పరిసర ప్రాంతాల్లో 33 పార్కింగ్ స్థలాలను ఎర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.





మేడారంలో ఆదివాసి కమ్యూజియంను సందర్శించి మాట్లాడుతన్న మంత్రి దనసరి సీతక్క









భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం యాపాలగడ్డ గ్రామం నుంచి సమ్మక్క భర్త పగిడిద్దరాజు, అరెం వంశీయులు మంగళవారం బయలు దేరగా కర్లపల్లికి చేరుకున్నారు. పెనుక వంశీయులు కూడా పగిడిద్దరాజుని తీసుకోని ఇక్కడ కలుసుకుని, ఇద్దరు అన్న దమ్ముల కుటుంబాలు అక్కడి నుంచి బయలు దేరుతారు. ఇందులో బాగంగా మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చుపటేల్, సమ్మక్క ప్రధాన పూజారి స్వామి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురుకొల్లా తిరుపతి, అరెం వంశీయులు, పెనుక వంశీయులు అందరు పగిడిద్దరాజుని తీసుకుని కర్లపల్లి దగ్గరికి చేరి, రేపు సాయంత్రానికి మేడారం గద్దెలపైకి చేరుకుంటారు.